జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 346 విశాఖపట్నం | ఆదివారం 13 ఆగష్టు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# చిరుత పంజాకు 'చిన్నారి' బలి

## అలిపిరి నడక దారిలో వెళ్తుండగా ఘటన

## రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టిటిడి చైర్మన్

## నడకమార్గాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : టిటిడి ఇఒ

## అత్యంత విషాదకరం : చంద్రబాబు



తిరుమల: అలిపిరి నడకదారి వెళుతున్న ఆరేళ్ల చిన్నారిపై చిరుత పులి దాడి చేసింది. అటవీ ప్రాంతంలోకి లాక్కుపోయి చంపేసింది. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ హృదయవిదారకర ఘటన శనివారం వెలుగు చూసింది. గత జూన్ 23న అదే ప్రాంతంలో చిరుత దాడికి గురైన బాలుడు కౌశిక్ మృత్యుంజయుడై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి క్షేమంగా చేరుకున్నాడు. ఆ ఘటన తర్వాత టిటిడి అప్రమత్తమై యుద్ధప్రాతిపదికన రక్షణ చర్యలు చేపట్టి ఉంటే చిరుతకు ఇప్పుడు చిన్నారి బలయ్యేది కాదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. చిన్నారి కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియాను టిటిడి చైర్మన్ ప్రకటించారు. అలిపిరి నడక దారిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామని టిటిడి ఇఒ తెలిపారు. టిటిడి మరిన్ని రక్షణ చర్యలు చేపట్టి ఉంటే ఈ ఘోరం జరిగేది కాదని టిడిపి అధినేత చంద్రబాబు ట్విట్టర్ వేదికగా స్పందించారు. టిటిడి అధికారులు సరైన రక్షణ చర్యలు చేపట్టనందునే చిరుత పులికి చిన్నారి బలైందని సిపిఎం విమర్శించింది. చిన్నారి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేసింది.

నెల్లూరు జిల్లా పోతిరెడ్డిపాలేనికి చెందిన శశికళ, దినేష్‌కుమార్ దంపతులు తన చిన్నారి లక్షిత (6)తో కలిసి శ్రీవారిని దర్శించుకోవడానికి శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు అలిపిరి నడక దాడిలో బయల్దేరారు. రాత్రి 7.30 గంటలకు లక్ష్మీనరసింహస్వామి గుడి వద్దకు చేరుకున్నారు. ఇంకో గంటలో తిరుమలకు చేరుకుంటారనగా ముందు వెళ్తున్న చిన్నారి వారికి కనిపించకుండాపోయింది. ఆ ప్రాంతంలో వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, రాత్రి సమయం కావడంతో గాలింపు చర్యలు చేసేందుకు వీలు పడలేదు. శనివారం ఉదయం గాలింపు చర్యలు చేపట్టగా లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కొద్దిదూరంలో బాలిక మృతదేహాన్ని గుర్తించారు. ఎలుగుబంటి దాడిలో మృతి చెందినట్లు టిటిడి డిఎఫ్ఒ తొలుత అనుమానం వ్యక్తం చేశారు. చిరుత దాడిలోనే చిన్నారి మృతి చెందినట్లు పోస్టుమార్టం అనంతరం రుయా ఆస్పత్రి వైద్యులు నిర్ధారించారు. బాలిక కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. తమ బిడ్డ మృతికి టిటిడి, అటవీ శాఖాధికారుల నిర్లక్ష్యమే కారణమని లక్షిత తల్లి ఆరోపించారు. అలిపిరి నడక దాడిలో వెళ్తున్న వారిపై వన్యమృగాలు వరుసగా దాడులు చేస్తున్నా మెట్ల మార్గాన్ని ఎందుకు మూసివేయడం లేదని ప్రశ్నించారు.

(మిగతా 2లో..)

# అవిశ్వాస తీర్మానంలో ప్రతిపక్షాల కూటమి ఓటింగ్‌కి భయపడింది : మోడీ




న్యూఢిల్లీ : పార్లమెంట్‌లో తనపై తెచ్చిన అవిశ్వాస తీర్మానంలో ఓటింగ్‌కి ప్రతిపక్షాల కూటమి (ఇండియా) భయపడిపోయిందని ప్రధాని నరేంద్రమోడీ విరుచుకుపడ్డారు. శనివారం పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న 'క్షేత్రీయ పంచాయతీ రాజ్ పరిషత్' సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మేము పార్లమెంట్‌లో ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని ఓడించాము. దేశంలో బిజెపిపై దుష్ప్రచారం చేసేవారికి తగిన సమాధానం ఇచ్చాము. ప్రతిపక్ష సభ్యులు పార్లమెంటును మధ్యలోనే వదిలేసి వెళ్లారు. వాస్తవానికి నిజం ఏమిటంటే అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు ప్రతిపక్షాలు భయపడ్డాయి. ఓటింగ్ జరిగి ఉంటే ఇండియా కూటమి బట్టబయలు అయ్యేది.' అని ఆయన అన్నారు.కాగా, కొన్నిరోజుల క్రితం హర్యానాలోని 'స్థానీయ స్వరాజ్' ప్రతినిధులతో సంభాషించే అవకాశం లభించింది. ఆ తర్వాత బెంగాల్‌లో 'క్షేత్రీయ పంచాయతీ రాజ్ పరిషత్' ప్రతినిధులతో మాట్లాడే అవకాశం లభించింది అని మోడీ అన్నారు. ఈ పంచాయతీరాజ్ సమావేశంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్‌లో 50 శాతం కమిషన్: ప్రియాంక గాంధీ



భోపాల్ : మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోంది. కాంట్రాక్టర్ల నుంచి 50 శాతం కమిషన్ తీసుకుంటోందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. ఈమేరకు ప్రియాంక శుక్రవారం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. 'కర్ణాటకలోని అవినీతి బిజెపి ప్రభుత్వం 40 శాతం కమిషన్ వసూలు చేసేది. మధ్యప్రదేశ్‌లోని బిజెపి 50 శాతం కమిషన్ వసూలు చేస్తూ.. తన అవినీతి రికార్డును తానే బద్దలుకొట్టుకుంది. 40 శాతం కమిషన్ ప్రభుత్వాన్ని కర్ణాటక ప్రజలు గద్దె దించారు. ఇప్పుడు మధ్యప్రదేశ్ ప్రజల 50 శాతం కమిషన్ ప్రభుత్వాన్ని కూడా రాబోయే ఎన్నికల్లో అధికారం నుండి తొలగిస్తారు' అని ప్రియాంక ట్వీట్ చేసింది. 50 శాతం కమిషన్ చెల్లించిన తర్వాతే చెల్లింపులు అందుతున్నాయని మధ్యప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్టర్ల యూనియన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాసిన లేఖను కూడా ప్రియాంక తన ట్వీట్‌కి జత చేసింది. అయితే సోషల్ మీడియాలో ప్రియాంక పోస్టుపై మధ్యప్రదేశ్ హెూం మంత్రి నరోత్తమ్ మిశ్రా మండిపడ్డారు. మధ్యప్రదేశ్‌లో అవినీతి జరిగిందని ప్రియాంక నిరూపించకపోతే.. ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మిశ్రా హెచ్చరించారు. అయితే బిజెపి ప్రభుత్వం అవినీతిమయమైందని, ఈ విషయాన్ని తమ పార్టీ నిరూపిస్తుందని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ మీడియా విభాగం చైర్మన్ కెకె మిశ్రా తెలిపారు.

# ఢిల్లీ సర్వీసుల బిల్లుకి రాష్ట్రపతి ఆమోదం



న్యూఢిల్లీ : ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే వివాదాస్పదమైన 'ఢిల్లీ సర్వీసుల బిల్లు' ఆమోదం పొందింది. తాజాగా ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా ఆమోదం తెలిపారు. దీంతో ఢిల్లీ సర్వీసుల చట్టం (ఢిల్లీ సర్వీసెస్ యాక్ట్)గా అమల్లోకి వచ్చింది.దేశరాజధాని ఢిల్లీలో ఐఏఎస్‌లతో సహా, ప్రభుత్వాధికారుల బదిలీలు, నియామకాలపై ఎన్నికైన ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని ఈ ఏడాది మే నెలలో సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.

(మిగతా 2లో..)




# ఉప్పొంగి ప్రవహిస్తున్న బియాస్ నది..

మండి: హిమాచల్ ప్రదేశ్‌లో బియాస్ నది ఉదృతంగా ప్రవహిస్తోంది. గత కొన్ని రోజుల నుంచి ఆ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బియాస్ నది ఉప్పొంగుతోంది. మండి జిల్లాలోని పాండో ప్రాంతంలో భారీగా వర్షాలు పడుతున్నాయి. చండీఘడ్-మనాలి, చండీఘడ్-కులు హైవేలను మూసివేశారు. అక్కడ ఆ రహదారి వెంట కొండ చరియలు విరిగిపడుతున్నాయి. మండి-పండోహ్ మధ్య ట్రాఫిక్‌ని ఆపేశారు. కటౌలా మార్గంలో ఉన్న ప్రత్యామ్నాయ రూటును కూడా బ్లాక్ చేశారు. అక్కడ కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. శుక్రవారం నుంచి ఎడతెరిపిలేకుండా మండిలో వర్షం పడుతోంది. దీంతో స్థానికంగా జనజీవనం స్తంభించిపోయింది.

## కొత్త వేరియంట్‌తో భారత్‌లో...

# కరోనా కేసులు పెరుగుతాయా..?



ఢిల్లీ: మొన్నటి వరకు ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టడంతో జనం ఊపిరిపీల్చుకుంటున్నారు. అయితే, ఇటీవల యూకేలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయి. కేసుల పెరుగుదలకు ప్రధానంగా కొత్త ఎరిన్ ప్రధానకారణమని తెలుస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కొత్త వేరియంట్‌ను 'వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్'గా వర్గీకరించింది. ఈ కొవిడ్ వేరియంట్ స్వభావాన్ని తెలుసుకునేందుకు అధ్యయనాలు కొనసాగుతున్నాయి. అయితే, కొత్త వేరియంట్ కేసులు భారత్‌లో కూడా కనిపించినట్లు వార్తలు వస్తున్నాయి.ఈ క్రమంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ కొత్త రూపాంతరంతో ముప్పు కలుగుతుందా..? అనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కొత్త వేరియంట్‌తో తీవ్రమైన ప్రమాదమేమి ఉండదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నాయి. అయితే, వేరియంట్‌లో ఉత్పరివర్తనాలను పరిశోధకులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఇన్ఫెక్టివిటీ గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలలో ఇన్ఫెక్షన్లు వేగంగా పెరగడానికి ఇదే కారణమని ఇప్పటి వరకు జరిగిన పలు పరిశోధనలు పేర్కొంటున్నాయి. ఈ వేరియంట్ ఒమిక్రాన్ వేరియంట్‌కు చెందిన సబ్‌వేరియంట్. తీవ్రమైన వ్యాధి, ఆసుపత్రిలో చేరే అవకాశం తక్కువగానే ఉంటాయని అంచనా వేస్తున్నారు.

**భారత్‌లో ప్రమాదం ఎంతా..?**

భారతదేశంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యారోగ్యశాఖ వర్గాలు పేర్కొన్నాయి. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొత్త వేరియంట్‌ల ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని జీనోమ్ సీక్వెన్సింగ్‌పై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చెప్పారు. దేశంలో కరోనా సంక్రమణ ప్రమాదం తక్కువగా ఉందని, అయితే ప్రజలందరూ వైరస్ సోకకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు తెరపైకి వచ్చిన ఒమిక్రాన్ అన్ని సబ్ వేరియంట్స్‌తో ఎలాంటి ప్రమాదం లేదన్నారు.

**కొత్త వేరియంట్ భారత్‌లో ఎప్పుడు కనిపించిందంటే..**

కొత్త వేరియంట్ మే నెలలోనే భారత్‌లో వెలుగు చూసింది. మే-జూన్‌లో భారతదేశంలో EG.5 గుర్తించినట్లు నేషనల్ టెక్నికల్ అడ్వైజరీ గ్రూప్ ఆన్ ఇమ్యునైజేషన్ కోవిడ్-19 వర్కింగ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ఎన్‌కే అరోరా తెలిపారు. ఈ సబ్ వేరియంట్ కారణంగా గత రెండు నెలల్లో దేశంలో కేసుల్లో పెరుగుదల, ఆసుపత్రిలో చేరిక కేసుల్లో ఎలాంటి మార్పులేదు. ప్రస్తుతానికి వేరియంట్‌పై ప్రజలు పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కరోనా ఇన్ఫెక్షన్‌ను నివారించేందుకు సాధారణ నియమాలు పాటిస్తే సరిపోతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

**వేరియంట్ గురించి అధ్యయనాలు ఏం చెబుతున్నాయంటే..**

ఈ కొత్త వేరియంట్ పేరెంట్ XBB.1.9.2తో పోల్చితే.. స్పైక్‌లో మరికొన్ని ఉత్పరివర్తనలు ఉన్నాయని ప్రాథమిక అధ్యయనాలు పేర్కొంటున్నాయి. ఈ మ్యుటేషన్ ఇంతకు ముందు ఇతర కరోనావైరస్ వేరియంట్లలోనూ కనిపించింది. ఈ రూపాంతరం ఎలాంటి సమస్యలకు దారి తీస్తుందో ఎప్పుడు అంచనా వేయలేమని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా వెలుగు చూసిన 35శాతం కరోనా వేరియంట్లలో 465 ఉత్పరివర్తనాలు ఉన్నాయి.

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్ మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.

వేతనం : 15,000/- P.M. + TA DA Actual

Forward applications through WhatsApp to the following no

AP Contact

9441503772, 9000621111

TS Contact

9154958315,8886022523

మాస్టర్ కీ TV ఛానల్



Sneha TV

NEWS IS RIGHT

# రైతుకు ఉన్న మానసిక ఒత్తిడి ఈ ప్రపంచంలో వేరొకరికి ఉండదు: ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి

## ప్రైవేట్ మాధ్యమాలు కూడా బాధ్యత కలిగి ఉండాలి: డా.జి. కొండల రావు, ఐ.ఐ.ఎస్




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: సమాజంలో ప్రభుత్వ మాధ్యమాల పాత్ర ఎంతో బాధ్యతతో కూడినది అలాగే ప్రైవేట్ మాధ్యమాలు కూడా అంతే బాధ్యతతో ఉండాలి అని డా.జి. కొండల రావు, ఐ.ఐ.ఎస్ ప్రాంతీయ వార్తా విభాగాధిపతి, ఆర్.ఎన్. యూ, దూరదర్శన్, విజయవాడ వారు అన్నారు. ఈరోజు డిప్లమో జర్నలిజం విద్యార్థులకు ఆన్లైన్ శిక్షణ తరగతులలో భాగంగా జూమ్ మీటింగ్ లో మాట్లాడుతూ ప్రైవేటు మాధ్యమాల వలె వ్యాపార దృక్పథంలో కాకుండా, ప్రజలను భయాందోళనలకు దూరం చేసే విధంగా, కొన్ని విపత్కర పరిస్థితులలో ప్రజల భయాందోళనలు పారద్రోలి ధైర్యాన్ని నింపేలా తమ వ్యక్తిగత, కుటుంబ, సామాజిక , ఆరోగ్య జీవితం పట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలను చైత్యపరచడం, ప్రభుత్వ సామాజిక మాధ్యమాల ప్రధాన కర్తవ్యం అన్నారు. ఇటీవల ప్రపంచవ్యాప్తం గా మానవ సమాజాన్ని అతలాకుతలం చేసిన కరోనా వైరస్ గురించి మనకు తెలిసిందే. మానవాళి అత్యంత ఆందోళనకు గురైన కాలంలో ప్రభుత్వ ప్రసార మాధ్యమాలు అయిన ఆకాశవాణి ( ఆల్ ఇండియా రేడియో) మరియు దూరదర్శన్ టెలివిజన్ నిర్వర్తించిన పాత్ర ఎంతైనా ప్రశంసనీయం. కరోనా వైరస్ సృష్టించిన భయోత్పాతంలో ప్రజలు కొట్టుకుని పోకుండా, ప్రభుత్వ ప్రసార మాధ్యమాలు ప్రజలను కరోనా మహమ్మారి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రత్యేక వార్తా బులెటిన్లు రూపొందించి ప్రసారం చేసాయి. మాస్కులు, శానిటైజర్ల అవసరాన్ని , ప్రజలు వ్యక్తిగత దూరాన్ని పాటించవలసిన అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరోనా శిబిరాల వివరాలు అందుకు సంప్రదించవలసిన ప్రభుత్వ అధికారులు వివరాలు, వేక్సిన్ ల గురించిన సమాచారం, ఆవిధంగా ప్రతి అప్ డేట్ ని ప్రత్యేక వార్తా బులెటిన్ ల ద్వారా ప్రజలకు అందించాయి. ప్రజలను భయాందోళనలకు దూరం చేయడమే కాకుండా, ప్రజల కోసం ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు సంబంధించిన వివరాలను ప్రజలకు చేరవేయడం లో ప్రభుత్వ ప్రసార మాధ్యమాల పాత్ర విస్మరించలేనిది. ఉదాహరణకు ఆరోగ్యానికి సంబంధించి ఆయుష్మాన్ భవ, మహిళలకు సంబంధించి డ్వాక్రా , గ్రామీణ వ్యవసాయ కూలీల గురించి ఉపాధి హామీ పథకం మొదలగునవి. పథకాల వివరాలు తెలియ జేయడమే కాకుండా, వాటిని పొందుకోవడం కోసం ఎలా అప్లై చేయాలి అనే వివరాలను కూడా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరంగా ఈ ప్రచార మాధ్యమాలు తెలియజేస్తాయి. దూరదర్శన్ ప్రసారం చేసే ప్రతి వార్తా బులెటిన్ లో 20నుండి 25శాతం వరకు పథకాల గురించి వాటివలన ప్రజలకు ఒనగూరే ప్రయోజనాల గురించి వివరిస్తుంది. రవాణా సదుపాయాలు లేని మారు మూల ప్రాంతాలకు కూడ ఆకాశవాణి వార్తలు చేరడం ఓ విశేషంగా భావించవచ్చు. సముద్ర తీర ప్రాంత ప్రజలు ముఖ్యంగా మత్స్యకారులు వేటకు వెళ్ళేముందు వాతావరణ పరిస్థితులను తెలుసుకోవడానికి రేడియో వార్తల మీదే ఆధారపడతారు అనే సంగతి మనకు తెలిసిందే. ఆ విధంగా ప్రభుత్వ ప్రసార మాధ్యమాలు మానవీయ కోణంలో, సేవా దృక్పథంతో, ప్రజలకు పశుతప్పని సరిగా అవసరమైన సమాచారాన్ని లాభాపేక్ష లేకుండా, ప్రజలకు అందిస్తూ ఎంతో బాధ్యతగా తమ పాత్రను నిర్వర్తిస్తున్నాయి.

వత్తిడి ని జయించడం ఎలా?

మానసిక ఒత్తిడి అనేది ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలపై ఆధారపడి జీవనస్థితిగతులు సంక్లిష్టమైన సమస్యలలో ఉన్నప్పుడు ఒత్తిడి అనేది ఏర్పడడం సహజం అయినదని మరియు మానసిక ఒత్తిడి దానికి సంబంధించిన విషయ పరిజ్ఞానం అనేది చాలా సంక్లిష్టమైన సబ్జెక్టు అని మాజీ రెక్టార్ ఎస్వీ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జర్నలిజం డిప్లమో స్టూడెంట్స్ ఆన్లైన్ శిక్షణ(జూమ్) తరగతులలో భాగంగా నేడు ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి ఒత్తిడిని అధిగమించడం ఎలా? అనే విషయంపై మాట్లాడినారు. మానవులలో అన్ని రకాల రోగాలకు అన్ని రకాల సమస్యలకు దారి తీసే ఒక మానసిక పరిస్థితి అన్నారు. ఈ మానసిక పరిస్థితిని అర్థం చేసుకునే విధానం కలిగిన వారు ఎవరైనా ఈ ఒత్తిడిని చాలా వరకు జయించవచ్చు. ఈ మానసిక ఒత్తిడి లేని మనిషి ఈ రోజులలో ఒక్కరు కూడా దొరకరేమో అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఒత్తిడి రావటానికి చాలా కారణాలున్నాయి అని ఒక మానసిక ఒత్తిడే కాదని ఆరోగ్యానికి సంబంధించిన ఒత్తిడి అవ్వవచ్చు అని, అతిగా ఆలోచించడం వల్ల వచ్చే ఒత్తిడి కావచ్చు, ఆర్థిక సంబంధమైన విషయాలపై ఒత్తిడి కావచ్చు, కుటుంబ సంబంధాల విషయాలలో ఒత్తిడి కావచ్చు ఇలా అనేక రకాలుగా చెప్పుకోవచ్చు అన్నారు. ఈ ప్రపంచంలో జర్నలిస్టులే కాక ఇతర రకరకాల వృత్తులలో ఉన్న వారు కూడా ఆ విధమైన ఒత్తిడిలో మగ్గుతున్నారు అనవచ్చు. ఉదాహరణకు రైతుకు ఉన్న మానసిక ఒత్తిడి ఈ ప్రపంచంలో వేరొకరికి ఉండని పరిస్థితి . ఎందుకంటే తన పొలంలో పంట పండించే ఏర్పాటులలో భాగంగా దుక్కి దున్నే సందర్భంలో నారుమడి వేసే సందర్భంలో పొలంలో నాట్లు వేసే సందర్భంలో, పురుగు మందులు పిచికారీ సందర్భంలో, పంటకు నీటిని అందించే సందర్భంలో, ఆ పంటను కోసి నూర్పిడి చేసే సందర్భంలో, పంట చేతికి వచ్చే సందర్భంలో సంభవించే ప్రకృతి వైపరీత్యాల విషయంలో అనేక రకాలైన ఒత్తిడి లకు గురికావడం మనం చూస్తూ ఉంటాము. అంతేకాక పంట చేతికి వచ్చిన తరవాత వ్యాపారికి అమ్మే సందర్భంలో కూడా అనేక ఒత్తిడిలకు గురి కావడం చూస్తున్నాము. విత్తు విత్తిన నాటి నుండి పంట చేతికి వచ్చి అమ్ముకునే వరకు కూడా రైతు అదే ఒత్తిడిలో ఉంటారు. అదేవిధంగా జర్నలిస్టు విషయంలో పని ఒత్తిడి అనేది సమయంతో పని లేకుండా ఏ టైం లో ఏ వార్త వస్తుందో ఆ వార్త ప్రచురించే విధానం వాటి మీద దృష్టి పెట్టి సమయపాలన మర్చిపోతూ ఉంటారు. మన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారు చెప్పినట్లు ప్రతి వ్యక్తి ఒక గోల్ తో పని చేయాలి (కలలు కనాలి). ఆ గోల్ నెరవేరే విధంగా మన ఆలోచనా విధానం ఉండాలి(కార్యరూపం దాల్చేలా పని విధానం ఉండాలి). అలానే జర్నలిస్టు కొన్ని విషయాలలో ఒక గమ్యం ఏర్పాటు చేసుకొని వార్తలను అన్వేషించే ప్రక్రియలో అతను అనుకున్న ప్రకారం గమ్యం చేరకపోయినచో సహజంగా ఒత్తిడి ఉంటుంది. అంతేకాక వార్తలు తయారు చేసే విధానంలో గమ్యంలో చేరకపోవడంలో ఉన్న ఒత్తిడితో పాటు కుటుంబ విషయాలలో సమయపాలన పాటించకపోవడం వల్ల కూడా అనేక ఒత్తిడిలకు గురి కావలసిన సందర్భాలు అనేకం ఎదురవుతాయి. ఈ విధమైన ఒత్తిడులు అన్నీ మానసిక ఒత్తిడి కిందకు వస్తాయి. ఇలాంటి ఒత్తిడి లకు గురైన వందమందిలో 50 మంది మానసిక శాస్త్రవేత్తలు సంబంధం లేకుండా వారికి వారే ఒత్తిడి నుండి బయటికి వచ్చేలా జీవనశైలిని మార్పు చేసుకుంటారు. మరి కొంతమంది ఒత్తిడిలో ఉన్న ప్రజలు డిఫెన్స్ మెకానిజం అయిన యోగ మెడిటేషన్ జాకబ్ సన్స్ రిలాక్సేషన్ తదితర పద్ధతుల ద్వారా ఒత్తిడి నుంచి బయటపడవచ్చు. నేటి సమాజంలో కుటుంబాలలో భార్యాభర్తలు ఉద్యోగం చేయాలి అనే విధానం వచ్చినప్పటికీ ఒక రకమైన ఏక చక్రాధిపత్యం పురుషులు స్త్రీ మీద గాని స్త్రీ పురుషుల మీద గాని చేయడం కూడా ఒక రకమైన ఒత్తిడే. గతంలో కుటుంబాలలో భర్త బయట వ్యవహారాలు చక్కదిద్దితే భార్య ఇంటి విషయాలు అన్ని చక్కబెట్టేది. అలా నెగిటివ్ థింకింగ్ అనేది లేకుండా కుటుంబాలు ఒత్తిడి లేకుండా ఉండేవి. అదేవిధంగా ఇద్దరూ ఉద్యోగస్తులైన భార్యాభర్తలు పాజిటివ్ థింకింగ్ మరియు టన్నెల్ విజన్ నుండి బ్రాడ్ విజన్లోకి వచ్చినట్లయితే కొంతవరకు ఒత్తిడిని జయించవచ్చు. ఈ విధంగా మనం చేసే ప్రతి పనిలో మనకు ఇష్ట ప్రకారం చేసినట్లయితే చాలావరకు ఈ ఒత్తిడి నుంచి దూరంగా ఉండవచ్చు అని ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

# నూతన రాజకీయ పార్టీకి అనుబంధంగా అత్యున్నత కమిటీ ఏర్పాటు...

### అన్ని కులాల నాయకులకు కమిటీలో స్థానం

### రాజకీయ ,రాజకీయేతర నిర్ణయాలు తీసుకునేది అత్యున్నత కమిటీనే

### పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో వస్తున్న నూతన పార్టీ కి అనుబంధంగా ఇప్పటికే పలు విభాగాలలో కమిటీలను ఏర్పాటు చేయగా, రాజకీయ ,రాజకీయేతర నిర్ణయాలు తీసుకోవడానికి అత్యున్నత కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీ నిర్మాణంలో భాగంగాఏపీ రాష్ట్రానికి సంబంధించిన రాజకీయ ,రాజకీయేతర నిర్ణయాలు తీసుకోవటానికి అత్యున్నత కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఈ కమిటీలో కి ఒక్కొక్క కులం నుంచి అర్హులైన వారిని ఒకరిని తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతీ కులం నుంచి అర్హులైన ( ఆశయం ఆర్థికం ఆలోచన) వారిని రికమెండ్ చేయవలసిందిగా వారి వారి కుల పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ప్రతీ కులం వారికి చట్ట సభలలో అడుగు పెట్టే అవకాశం ఇవ్వడానికి ఈ కమిటీ దోహదపడుతుందని ఆయన తెలిపారు.

# చిరుత పంజాకు 'చిన్నారి' బలి

(మొదటి పేజీ తరువాయి)

భక్తుల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని ఆమె కన్నీరుమున్నీరయ్యారు.

**రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో : టిటిడి చైర్మన్**

లక్షిత కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వనున్నట్లు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. ఇందులో రూ.5 లక్షలు టిటిడి, మరో రూ.5 లక్షల అటవీ శాఖ తరుపున అందిస్తామని చెప్పారు. బాలిక మృతదేహం లభించిన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. తిరుమల సందర్శకుల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. భద్రతాపరమైన ప్రతిపాదనలపై చర్చించి టిటిడి ఖర్చుతో రక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. చిన్న పిల్లలతో నడకమార్గంలో తిరుమలకు వచ్చే తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**నడకమార్గాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : టిటిడి ఇఒ**

నడకదారుల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్ల టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి, అటవీ, పోలీసు అధికారులతో ఆయన అత్యవసరంగా సమావేశమయ్యారు. నడక మార్గంలో 500 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇరువైపులా కంచె ఏర్పాటుకు సమగ్ర నివేదిక అందించాలని డిఎఫ్‌ఒను ఆదేశించారు. చిరుత దాడి ఘటనపై సిసిఎఫ్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీన్ రీకనస్ట్రక్షన్ చేయించి, చిరుతను బంధించడానికి బోన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు మాత్రమే ఈ దారిలో అనుమతించే అంశాలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

**అత్యంత విషాదకరం : చంద్రబాబు**

చిన్నారి లక్షిత మృతి అత్యంత విషాదకరమని టిడిపి అధినేత చంద్రబాబు ట్విట్టర్ వేదికగా స్పందించారు. కొద్దిరోజుల క్రితం చిరుత దాడిలో బాలుడు గాయపడ్డాడని చంద్రబాబు గుర్తు చేశారు. టిటిడి మరిన్ని రక్షణ చర్యలు చేపట్టి ఉంటే ఇప్పుడు ఈ ఘోరం తప్పేదని పేర్కొన్నారు.

**రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి : సిపిఎం**

టిటిడి అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షిత మృతి చెందిందని, ఆ చిన్నారి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. కౌశిక్ ఘటన జరిగినప్పుడే టిటిడి అధికారులు అప్రమత్తమై తగు చర్యలు తీసుకొని ఉంటే ఈ రోజు లక్షిత ఘటన జరిగేది కాదన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రుయా మార్చురీలో ఉన్న లక్షిత మృతదేహాన్ని సిపిఎం నాయకులు పరిశీలించారు. బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు.

# ఢిల్లీ సర్వీసుల బిల్లుకి రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ తీర్పు వచ్చిన మరుసటిరోజే అధికారుల బదిలీలు కేంద్రం నియంత్రణలో ఉండేలా మోడీ ప్రభుత్వం ఓ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ ఆర్డినెన్స్‌పై ఆమ్‌ఆద్మీ పార్టీ ప్రభుత్వం తీవ్రంగా మండిపడింది. పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లు ప్రవేశపెట్టినా.. వ్యతిరేకంగా ఓటు వేయమని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రతిపక్షనేతల్ని కోరారు. వర్షాకాల సమావేశాల్లో ఆర్డినెన్స్ స్థానంలో ఢిల్లీ సర్వీసుల బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' వ్యతిరేకించింది. సభల్లో ప్రతిపక్షాల నిరసనల మధ్యే ఈ బిల్లు ఆమోదం పొందింది. తాజాగా రాష్ట్రపతి సంతకంతో ఈ బిల్లు చట్టంగా మారింది. ఢిల్లీ సర్వీసుల బిల్లుతోపాటు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, జనన, మరణాల నమోదు (సవరణ) బిల్లు, జన్ విశ్వాస్ (సవరణ) బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో ఇవి కూడా చట్టంగా మారాయి.

# శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి అన్నదానం



కార్వేటినగరం (ప్రజాపాలన): కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో దాతలు సహాయంతో ప్రతి శనివారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా దాతలు వచ్చినట్లయితే శుక్రవారం శనివారం రెండు రోజులపాటు కూడా అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈరోజు అన్నదాన కార్యక్రమానికి దాతలు డాక్టర్ .ఝాన్సీ రాణి తిరుచానూరు వాసులు జన్మదినం పురస్కరించుకొని 150 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మురళి గోపాల్ ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 16న కార్వేటి నగరం లో జాబ్ మేళా

కార్వేటినగరం (ప్రజాపాలన): రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ%శీ% చేసుకోవాలని చిత్తూరు జిల్లా నైపుణ్య భివృద్ధి సమస్త మేనేజర్ గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటిఐ లో పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ ) ఈనెల 16వ తేదీన మినీ జాబ్ మేళా అర్హులైన అభ్యర్థులకు తమ విద్యా అర్హత ధ్రువ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. జాబ్ మేళాలో టిసిఎల్, ఎ కార్డ్, ఉస్టిక్, వంటి కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. వీరి వెంట ఎంపీడీవో మోహన్ మురళి, అయితే ప్రిన్సిపాల్ మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# "అజరామరం గద్దరన్న.. మాట పాట ఆట "

**మహాబోధి సాహిత్య వేదిక**



అనంతపురం(ప్రజాపాలన): నగరంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు మహాబోధి సాహిత్య వేదిక నిర్వహణలో అధ్యక్షులు మహాబోధి కృష్ణమూర్తి, ప్రజాగాయకుడు దాసరి ఆదినారాయణ గార్ల ఆధ్వర్యంలో గద్దరన్న మృతికి సంతాప సభ నిర్వహించారు. తొలుత గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి, ఆహ్వానితులు పూలను సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రారంభంలో సామజిక స్పృహ కల్గిన రచయిత సాక్షి గంటి మురళీకృష్ణ ప్రత్యేకంగా రచించిన గద్దరన్న నివాళి గేయాన్ని, ఆదినారాయణ పాడి సభను ప్రారంభించారు. సభ అనుసంధాన కర్తగా వ్యవహరించిన మహాబోధి కృష్ణమూర్తి సభనుద్దేశించి పరిచయంచేస్తూ గద్దరన్న పనిచేసిన కెనరాబ్యాంకు లో నేనూ ఉద్యోగి కావడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రజా విప్లవ వాగ్గేయకారుడు గద్దర్ అనీ, గద్దర్ ప్రత్యేక శైలి "మాట పాట ఆట అజరామరం" అన్నారు. ఇంకా సభలో వక్తలు, ఆహ్వానితులు మాట్లాడుతూ గద్దరన్నజీవితాన్ని ప్రజా కళలకే అంకితం చేసారని, చివరి శ్వాస వరకూ పాటే ప్రాణంగా, ప్రశ్నించే పాటగా చరిత్రలో నిలిచారని, వీరి బాణిని అనుకరించని ఉద్యమం, వీరి బాటను అనుసరించని సంఘాలు లేవన్నారు. తెలంగాణ పల్లెలో పేదింట్లో పుట్టి, ఇంజనీరింగ్ చదివి, కెనరాబ్యాంకు ఉద్యోగంలో చేరి, వదిలిపెట్టి అజ్ఞాత విప్లవ ఉద్యమంలో పనిచేస్తూ, విరసం, జననాట్యమండలి లో చురుకైన పాత్ర పోషించారని వారి విప్లవపాటలు ప్రత్యేక తెలంగాణ సాధనలో ముఖ్యపాత్ర పోషించడం ఒక చరిత్ర అన్నారు. అటువంటి గద్దర్ కు అనంతపురం జిల్లాతో సుదీర్ఘంగా సంబంధాలు ఉన్నాయని, పెనుకొండ, కదిరి, ఉరవకొండ, గుంతకల్ వంటి అనేక ప్రాంతాల్లో ఉద్యమ సహచర మిత్రులు, అనుయాయులు అనేకమంది వుండేవారని, అనేక సార్లు వచ్చి వెళ్లారని, విరసం సీనియర్ నాయకులు జెట్టి జైరాం గారు గుర్తు చేశారు. ఈసభలో ఆహ్వానితులు, వక్తలుగా మహాబోధి కోశాధికారి మాజీ డి సీ ఓ హెచ్ మారెప్ప, ఆశావాది సాహితీ కుటుంబం నుండీ ఆర్ట్స్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఆశవాది శశాంక మౌళి, సీనియర్ ఉద్యమనేత ఆశావాది జగజ్జీవన్, సాక్షి మురళీ, వేమన సంస్థ అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి, మధురకవి మధురశ్రీ, ఉమర్ అలీషా సంస్థ రియాజిద్దీన్, జూటూరు షరీఫ్, 'అనంతపురం' ఎడిటర్ తోట నాగరాజు, 100 టీ ఎం సి రామాంజనేయులు, ఎస్సి ఎస్టీ జె ఏ సి నేత సాకేహరి,వై యెస్ఆర్ నాయకులు మాజీ జననాట్యమండలి సభ్యులు రాజారామ్, న్యాయవాదులు భీమన్న, రంగనాయకులు, టీచర్స్ సంఘం రామన్న మరియు ఇతర సామాజిక ఉద్యమ యువ నాయకులు పాల్గొన్నారు. ప్రజాగాయకుడు చివరగా దాసరి ఆదినారాయణ వందన సమర్పణ గావించారు.



గుంటూరు జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు చే 12గంటల నిరసన దీక్ష ను ప్రారంభం చేయుంచిన గుంటూరు జిల్లా జె.ఎ.సి చైర్మన్ శ్రీ ఘంటశాల శ్రీనివానరావు ప్యాక్టో రాష్ట్ర మాజీ చైర్మన్ శ్రీ జోషప్ సుధీర్ కుమారు ,జిల్లా,రాష్ట్ర ప్యాక్టో కార్యవర్గం.. గుంటూరు

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి అన్నదానం



మధిర ఆగస్టు 12 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధి లో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు శ్రీమాన్ ఉసిరిక శ్రీరామ్ ధర్మపత్ని మౌలిక సాయి , పుల్లఖండం చంద్రశేఖర్ ధర్మపత్ని పద్మావతి, శ్రీమాన్ శివరాజ్ శ్రీనివాసరావు ధర్మపత్ని రాజేశ్వరి, శ్రీమాన్ కీర్తిశేషులు వంగవీటి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం వారి కుమారుడు–కోడలు హరివీర కుమార్– జ్యోతి శ్రీమాన్ కీర్తిశేషులు స్వామి సక్కుబాయి జ్ఞాపకార్థం వారి కుమారుడు– కోడలు కీర్తిశేషులు స్వామి సతీష్ – రజిని వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు అనంతరం ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అని అన్నదానం చేయటం ఆ వెంకటేశ్వర స్వామి దీవెనలు అందరు ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, కొల్లా రామకృష్ణ,యార్లగడ్డ నరసింహారావు, యార్లగడ్డ రమేష్, తూములూరి ఉపేందర్, శీలం సత్య ప్రసాద్ (సేల్స్ టాక్స్), కేతేపల్లి రాజశేఖర్ తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ వారోత్సవాలో బాగంగా పశు ఆరోగ్య వైద్య శిబిరాలు



మధిర రూరల్ ఆగస్టు 12 ప్రజాపాలన ప్రతినిధి మండలంలో ఇల్లూరు, మాటూరు గ్రామాలలో పశు ఆరోగ్య వైద్య శిబిరాలు మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినారు ఈ వైద్య శిబిరాలను గ్రామ సర్పంచులు కోటా రామారావు, శ్రీమతి మేడిశెట్టి లీలావతి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మేడిశెట్టి లీలావతి మాట్లాడుతూ రైతులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనిఈ పశు వైద్య శిబిరాలలో అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేసి, నులిపురుగులు నివారణ మందులు పంపిణీ చేసినారుఈ కార్యక్రమంలో వీ ఎల్ ఓ జెవివో వి ఏ ఓ ఎస్ అధికారులు లు రఫీ అహ్మద్, లక్ష్మణ రావు, కొండల రావు, రమేష్, లు భాస్కర్, వెంకటేశ్వర్లు, సాయి చంద్రిక, జాన్ బీ, కరీమూన్, గోపాల మిత్రులు వలరాజు, సురేష్, అప్పారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



మంచిర్యాల టౌన్, ఆగష్టు 12, ప్రజాపాలన : ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మంచిర్యాల జిల్లా కేంద్రం న్యూడెమోక్రసీ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సిద్దార్థ రాంమ్మూర్తి అధ్యక్షతన పలు ప్రజా కుల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడుల పై కోటపల్లి మండలం శంకరాపూర్ గ్రామంలో జరిగిన సంఘటన పై చర్చించారు నేతకాని కులానికి చెందిన దుర్గం బాపు పైన అహంకారంతో రాంరెడ్డి చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఎస్ సి ఎస్ టి ల పైన జరుగుతున్న దాడులలో ఫిర్యాదు చేసిన వెనువెంటనే నిర్ధారణ చేసి అరెస్టు చేయాలని బాధిత కుటుంబానికి పోలీసులు అధికారులు రక్షణగా ఉండి మనో ధైర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డే ను క్రమం తప్పకుండా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ రాష్ట్ర యువజన నాయకులు అనపర్తి యువరాజ్ సి పి ఎం జిల్లా కార్యదర్శి సంకె రవి కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు మోహన్ మంచిర్యాల జిల్లా విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్ సి పి ఐ ఎం ఎల్ లాల్ కుమార్ మాల మహానాడు జిల్లా నాయకులు పైడిమల్ల నర్సింగ్ కనుక రాజు అసంపెల్లి శ్రీనివాస్ దుర్గం రవి జాడి ఏసయ్యా ప్రకాశ్ ప్రేమ్ కుమార్ రత్నం తిరుపతి మురపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి లక్షిత మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి.. అటాక్ చేసింది చిరుతనే..

ప్రజాపాలన న్యూస్ తిరుపతి :తిరుమల నడక మార్గంలో పిల్లలకు భరోసా లేదు. పిల్లలతో నడక మార్గంలో వెళ్తున్న వాళ్లు వెయ్యి కళ్లతో వాళ్లను కనిపెట్టుకునే ఉండాలి. లేదంటే లక్షిత తరహాలో ఏమైనా జరగొచ్చు. జూన్ 23న చిరుత దాడి నుంచి కౌశిక తప్పించుకోగలిగాడు. పిల్లిని తరుముకుంటూ వచ్చిన చిరుత.. చేతికి అందిన కౌశిక్‌ను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసింది. వెంటనే స్థానికులు అప్రమత్తం కావడంతో బతికి బయట పడ్డాడు. కానీ ఇప్పుడు లక్షిత కథ వేరు. పెద్దలు బిస్కెట్లు కొనేందుకు అలా షాప్‌కి వెళ్లారో లేదో ఇలా.. తిరుమల నడకదారిలో చిరుత దాడిలో ప్రాణాలు కోల్పోయిన లక్షిత మృత దేహానికి పోస్టుమార్టం పూర్తయ్యింది. లక్షిత మృతికి చిరుతే కారణం తేల్చారు ఫోరెన్సిక్ నిపుణులు. చిరుతే దాడి చేసినట్లు పోలీసులకకు స్పష్టం చేశారు ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ నిపుణులు. లక్షితను చిరుత చంపి తిన్నట్లు నిర్ధారించారు. తల భాగంపై అటాక్ చేసిన చిరుత.. ఆ తల భాగాన్ని తినేసినట్లు తెలిపారు. ఇక పోస్టు మార్టం అనంతరం అనంతరం లక్షిత మృతదేహాన్ని తిరుపతి రుయా మార్చురీ నుంచి నెల్లూరుకు తరలించారు. కాగా, లక్షిత మృతితో ఇటు కుటుంబంలో, అటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రుయా ఆస్పత్రిలో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. టీటీడీ, ఫారెస్ట్ అధికారుల తీరును తప్పుపట్టారు లక్షిత తల్లి. వన్య మృగాలు వరుసగా దాడులు చేస్తుంటే.. మెట్ల మార్గాన్ని ఎందుకు మూసివేయడం లేదని ప్రశ్నించారు. భక్తుల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడుతున్నారని లక్షిత తల్లి కన్నీరుమున్నీరయ్యింది. తమ బిడ్డ మృతికి అధికారుల తీరే కారణమని ఆరోపించారు బాధిత కుటుంబ సభ్యులు. భద్రతా చర్యలు తీసుకుని ఉంటే తమ బిడ్డ ప్రాణాలు పోయేవి కాదు కదా అని ప్రశ్నిస్తున్నారు. ఇక చిన్నారి లక్షిత తిరిగి రాదని తెలిసి పుట్టెడు దుఃఖంతో గుండెలవిసేలా రోధిస్తోంది ఆ చిన్నారి తల్లి.

టీటీడీ అధికారిక లెక్కల ప్రకారం.. తిరుమల అడవిలో చిరుత పులుల సంఖ్య భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. చిరుతల కదలికలను గుర్తించామని టీటీడీ అధికారులు చెబుతున్నారు. ఇదే విషయమై మూడు రోజుల క్రితమే మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ప్రకటించారు. అంతలోనే లక్షితపై చిరుత ఎటాక్ చేయడం తీవ్ర కలకం రేపింది. ఇక ఇలాంటి దాడులను నియంత్రించలేమా? అంటే సాధ్యం కాదంటోంది టీటీడీ. వన్యప్రాణులను కట్టడి చేయలేమని చెప్పేస్తున్నారు టీటీడీ అధికారులు. అది తమ పని కూడా కాందని చేతులు దులిపేసుకుంటున్నారు అధికారులు. ఇక దారికి అటూ ఇటూ గ్రిల్స్ పెట్టడంపై కూడా తర్జన భర్జన పడుతున్నారు అధికారులు. ఇలా చేయడానికి వన్యప్రాణ చట్టాలు అడ్డొస్తున్నాయని ఫారెస్ట్ సిబ్బంది చెబుతున్నారు.

తిరుమల నడక మార్గంలో పిల్లలకు భరోసా లేదు. పిల్లలతో నడకమార్గంలో వెళ్తున్న వాళ్లు వెయ్యికళ్లతో వాళ్లను కనిపెట్టుకునే ఉండాలి. లేదంటే లక్షిత తరహాలో ఏమైనా జరగొచ్చు. జూన్ 23న చిరుత దాడి నుంచి కౌశిక తప్పించుకోగలిగాడు. పిల్లిని తరుముకుంటూ వచ్చిన చిరుత.. చేతికి అందిన కౌశిక్‌ను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేసింది. వెంటనే స్థానికులు అప్రమత్తం కావడంతో బతికి బయటపడ్డాడు. కానీ ఇప్పుడు లక్షిత కథ వేరు. పెద్దలు బిస్కెట్లు కొనేందుకు అలా షాప్‌కి వెళ్లారో లేదో ఇలా ఓ వన్యమృగం



నోటకరుచుకువెళ్లిపోయింది. అడవిలోకి లాక్కెళ్లి తలభాగం తినేసింది. ఇప్పటి వరకు అది చిరుతా? ఎలుగుబంటా? అనే సందేహం ఉండగా.. ఫోరెన్సిక్ నిపుణులు మాత్రం లక్షితపై అటాక్ చేసింది చిరుతపులే అని తేల్చారు.

# ముద్రబోయిన నాయకత్వం మార్చండి

నూజివీడు, ఆగస్ట 11, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు ను మార్చాలని టిడిపిలోని దళితులు తీర్మానించారు. నూజివీడు పట్టణంలోని టౌన్ చర్చ్ సమీపంలో గల క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ లో ఈ మేరకు శుక్రవారం టిడిపి నియోజకవర్గ దళిత సమైక్య సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ముఖ్య అతిథులు మాజీ జెడ్పిటిసి అరికోటి పౌల్ రాజ్, టిడిపి యువనేత కోమారపు దావీదు, ఏపీ ఎమ్మార్పీఎన్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ కలపాల సురేష్ బాబు లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జిగా 2019 లో ముద్రబోయిన వెంకటేశ్వరరావు గన్నవరం నుండి వచ్చిన తరువాత దళితులను అవమానించడం, హేళన చేయడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తొలినాటి నుండి స్వర్గీయ నందమూరి తారక రామారావు, నేడు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు లపై ఉన్న అభిమానంతో టిడిపి జెండాను గుండెలకు హత్తుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈ బీసీలకు చెందిన అన్ని వర్గాల ప్రజలు అభిమానించడం జరుగుతుందన్నారు. ఓటు బ్యాంకుగా అటు బీసీలు ఇటు ఎస్సీలను చూస్తున్నారే కానీ, దళితులకు సమచిత స్థానం, గౌరవం అందించడం లేదని వాపోయారు. ఇటీవలి కాలంలో నూజివీడు పట్టణంలోని 14వ వార్డు బాపునగర్ ప్రాంతంలో వార్డు టిడిపి అధ్యక్షుడు బొడ్డు రాజు ను తొలగించి, వేరెవరికో ఆ పదవి అందించడం దారుణమన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి బొడ్డు రాజు కుటుంబం టిడిపి జెండా పట్టడమే తెలుసునన్నారు. ఒంటెద్దు పోకడ మాదిరి ముద్రబోయిన వ్యవహరిస్తున్న తీరుతో నియోజకవర్గంలో మళ్లీ ముద్రబోయిన ఓటమి తప్పదన్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా ముద్రబోయిన వెంకటేశ్వరరావును తొలగించి సమర్ధుడైన అభ్యర్థిని నియమించాలని కోరారు. ఒక అవమానంతో రామాయణం, మరొకసారి అవమానంతో మహాభారత యుద్ధం, కురుక్షేత్రం, భారతీయులందరి కి జరిగిన అవమానంతో స్వాతంత్ర పోరాటం వచ్చాయని గుర్తు చేశారు. దళితరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితుల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రచించినట్లు చెప్పారు. ప్రాథమికంగా అందరూ సమానంగా ఎదగాలని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్న ఎప్పటికీ దళితులు అణచబడుతూనే ఉన్నారని వాపోయారు. ఎంతోకాలం ఈ అణచివేత, అవమానాలు కొనసాగవని ఎలుగెత్తి చాటే ఎందుకు దళిత సమైక్య సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు ఒంటెద్దు పోకడలను దళితులంతా ఏకమై ఎదుర్కొని, దళితుల సత్తా ఏమిటో చూపించాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటం ఈనాటితో ముగిసేది కాదని, పటిష్ట ప్రణాళికతో కొనసాగే పోరాటానికి నేడు పునాది వేయడం జరిగిందని స్పష్టం చేశారు. భవిష్యత్తు కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

టిడిపికి "కాపా కాపు" :

నూజివీడు నియోజకవర్గంలో కష్టకాలంలో ఉన్నప్పుడు టిడిపిని కాపు కాసి, పదవులు వచ్చేలా చేసి కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన రావిచర్ల సర్పంచ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత కాపా శ్రీనివాసరావు ను పార్టీ అధిష్టానం కానీ, స్థానిక







నియోజకవర్గ ఇన్చార్జి కానీ పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టకాలంలో కోట్లు ఖర్చుపెట్టి పార్టీని కాపాడటం కాపా చేసిన తప్పా ..?! స్వార్థ రాజకీయాలు తెలియని కాపా... ఎల్లవేళలా పేదలతో ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకొని అండగా నిలిచే నిజమైన ప్రజానాయకుడిగా కాపా ఎదిగినట్లు చెప్పారు. ఇప్పటివరకు నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా ముద్రబోయిన వెంకటేశ్వరరావు బాధ్యతలు చేపట్టి తొమ్మిదేళ్లు గడిచిందని, ఒక ఎంపీటీసీ, ఒక జడ్పిటిసి, ఒక ఎంపీపీ, కనీసం ఒక వార్డు మెంబర్ ను గెలిపించుకున్నారా... అని సూటిగా ముద్రబోయినను ప్రశ్నించారు. ఇన్చార్జిగా ముద్రబోయినను మార్చకపోతే... నోటాకు ఓటు వేసి నూజివీడు టిడిపిలోని దళితుల సత్తా చూపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపిలోని దళిత నాయకులు విల్సన్ రాజు, థామస్, రావిచర్ల గ్రామ ఉపసర్పంచ్ ముల్లంగి మోషే, సుందర రావు, ఫకీరు, ఆనంద్, ఆగిరిపల్లి శేఖర్, రమేష్, చాట్రాయి దళిత నాయకులు శ్రీనివాసరావు, జోజి, తిరుపతిరావు, టిడిపి దళిత నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో ధ్వజాఅవరోహణం



కార్వేటినగరం: (ప్రజాపాలన) కార్వేటి నగర లో వెలిసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఆడి కృత్తిక వేడుకలు శనివారం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి, ధ్వజ అవరోహణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామికి, ఎండోమెంట్ అధికారులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ కార్యదర్శి కృష్ణ నాయక్, కమిటీ సభ్యులు కుమార్ ఆచార్, మంజుల, జయమ్మ,రేవతి, పయణి రెడ్డి, కుప్పారెడ్డి, సభ్యులు హరికుమార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**ఆదివారం 13, ఆగష్టు 2023**

# రోడ్‌మ్యాప్ దారెటు ?

నేడు రాష్ట్రంలోని ఈ మూడు పార్టీలూ, ఒక పక్క వారిలో వారు కలహించుకుంటూ, మరో పక్క అసలు నేరస్తులయిన మోడీ ప్రభుత్వానికి దాసోహమవడం రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేయడమే. దీనితో పిల్లుల తగవును కోతి తీర్చి, రొట్టెంతా తినేసినట్లు, మొత్తం రాష్ట్రాన్ని మింగేయాలని గోతి కాడ నక్కలా బిజెపి కాసుకు కూర్చుంది. అందులో భాగంగానే మోడీ మిత్రుడైన అదానీకి రాష్ట్ర ప్రభుత్వ వాటాను కూడా ఇచ్చేసి మొత్తం గంగవరం పోర్టును అప్పజెప్పారు. అదానీకి చెందిన వ్యక్తిని రాజ్యసభకు కూడా పంపించారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తూ, తానే ఏదో అభివృద్ధి చేసేస్తున్నట్లు నిస్సిగ్గుగా అబద్ధపు ప్రచారాలకు పాల్పడుతూ బలపడాలని బిజెపి చూస్తోంది. ఉత్తరాంధ్రకు ఇటీవల నాయకుల తాకిడి ఎక్కువయింది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు సాగు నీటి ప్రాజెక్టుల పేరున యుద్ధభేరి పర్యటన చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ ఈ అక్టోబరు నుండి విశాఖపట్నం మకాం మార్చేస్తారని ప్రకటించారు. వీరందరూ చేస్తున్నది ఉత్తరాంధ్ర అభివృద్ధికేనని ప్రకటించుకుంటూ, ఒకరినొకరు పరస్పరం తీవ్ర స్థాయిలో విమర్శించుకుంటున్నారు. ఉత్తరాంధ్రకు మీరు ద్రోహం చేశారంటే మీరు చేశారని, మేమే అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్నారు. ఎవరి గురించి వారు చెప్పుకోవడాన్ని చూసి ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. ఇతరులను విమర్శించడం కూడా వింతేమీ కాదు. కానీ, చాలా ఆశ్చర్యకరమైనది, అభ్యంతరకరమైనది, ప్రమాదకరమైనది ఏమిటంటే, వీరెవరూ రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు తీరని ద్రోహం చేస్తున్న కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని పల్లెత్తుమాట కూడా అనకపోవడం. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని ఏ ఒక్క అంశాన్నీ కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేయలేదు. ఉత్తరాంధ్ర, రాయలసీమల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలను అటకెక్కించేసింది. గిరిజన యూనివర్సిటీ నిర్మాణమే ఇంకా ప్రారంభం కాలేదు. పెట్రో యూనివర్సిటీ పిట్ట గోడలు కూడా లేపలేదు. రైల్వే జోన్ అయితే కేవలం ప్రకటనలకే పరిమితమయింది. విశాఖ మెట్రో రైల్ మాటే మరిచారు. ఇక రాష్ట్రంలో పోలవరం నిర్మాణం, పునరావాసం ఒక ప్రహసనమే. కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగరాజపట్నం పోర్టు సాధ్యం కాదని మోడీ ప్రభుత్వం తెగేసి చెప్పేసింది. రాజధానిపై నాటకాలాడుతోంది. అయినా ఉత్తరాంధ్రను, రాష్ట్రాన్ని తామే అభివృద్ధి చేయగలమని పోటీ పడుతున్న ఈ మూడు పార్టీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ఈ ద్రోహం ఎందుకు కనపడలేదో సామాన్యులకు అర్థం కాని అంశమే. వీరి ఉపన్యాసాలలో కానీ, ప్రకటనలలో కానీ దుర్భిణీ వేసి చూసినా రాష్ట్రానికి ఇంత అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ఒక చిన్న విమర్శ కూడా కనపడదు, వినపడదు. వీరి దాసోహం ఎంతవరకు దారి తీసిదంటే, తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంటును అమ్మేస్తామని మోడీ ప్రభుత్వం నిర్ణయించినా, తమలో తాము కలహించుకోవడమే తప్ప వీరెవరూ కిమ్మనడం లేదు. జగన్ ప్రభుత్వం, మోడీ ప్రభుత్వానికి సాష్టాంగపడిపోయింది. చివరికి ప్రతిపక్షాలన్నీ కలిసి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని కూడా వ్యతిరేకించి, మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా నిలిచింది. రాష్ట్రానికి తీరని ద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట కూడా అనకపోవడం ఏ విధంగా రాష్ట్ర ప్రయోజనాలకు లాభమో వారికే తెలియాలి. మన పొరుగు రాష్ట్రాలయిన తెలంగాణ, తమిళనాడు లోని అధికార పార్టీలు అవిశ్వాస తీర్మానం అవకాశాన్ని వినియోగించుకుని, ఆయా రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాలతో మోడీ ప్రభుత్వాన్ని బోనులో నుంచో పెట్టాయి. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవడం, రాష్ట్రానికి వారు చేస్తున్న ద్రోహంలో భాగస్వాములవడం తప్ప మరొకటి కాదు. యుద్ధభేరి పేరున బయలుదేరిన చంద్రబాబు రాష్ట్ర విభజన తరువాత ఉత్తరాంధ్ర నీటి ప్రాజక్టులు ఎన్ని పూర్తి చేశారు? తోటపల్లి తానే పూర్తి చేశానని అవాస్తవాలు, గొప్పలు చెప్పుకుంటున్నారు కానీ, వాస్తవంగా 2003లో దాని శంకుస్థాపన, 2015లో దాని ప్రారంభం తప్ప వేరేమీ చేయలేదు. 2004, 2014 మధ్యే నిర్మాణం జరిగింది. ఇప్పటికి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం వుంది. అంటే వీరు అధికారంలో లేని కాలంలోనే దీని పనంతా జరిగింది. అయితే, శంకుస్థాపన, ప్రారంభం చేయడం ఈయనకు కలిసొచ్చిన అంశం. ఉత్తరాంధ్రకు జీవనాడి అని చెప్పుకునే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజక్టుకు 2009లో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు శంకుస్థాపన చేయగా, 2014లో వీరి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత, ఇది ఆచరణ సాధ్యం కాదని తెలిపి అటకెక్కించేయాలని చూశారు. ఈ ప్రాంత ప్రజల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో ఎన్నికల ముందు 2018లో మరోసారి శంకుస్థాపన చేయడం తప్ప, వీరు చేసిందేమీ లేదు. వంశధార, నాగావళి అనుసంధానం వంటి ప్రకటనలే తప్ప ఆచరణలో ఆ అయిదేళ్లలో ఒరిగిందేమీ లేదు. వంశధార నిర్వాసితుల సమస్యలు నేటికీ కూడా అపరిష్కృతంగానే వున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలు, జూట్‌మిల్లులు, చిన్న పరిశ్రమలు అనేకం వున్నప్పటికీ వాటి గురించి పట్టలేదు. శ్రీకాకుళం ఉద్దానంలో కిడ్నీ వ్యాధులతో ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకున్న పాపాన పోలేదు. తిరిగి, విభజన చట్టాన్ని అమలు చేయకుండా ద్రోహం చేసిన ఆ మోడీ ప్రభుత్వాన్నే భుజాన మోశారు. చివరలో ఎన్నికల ముందు ఏవో కొంగ జపాలు చేసినా అప్పటికే జరగవలసిన అన్యాయం జరిగిపోయింది. అన్యాయాన్ని ప్రశ్నించడమే తన లక్ష్యమని బయలు దేరిన జనసేనాని పవన్ కళ్యాణ్ ఎందుకో ఈ అన్యాయాన్ని ప్రశ్నించడాన్ని మాత్రం ఆపేశారు. తాజాగా ఈ నెల 10వ తేదీన విశాఖపట్నంలో జరిగిన సభలో విశాఖకు, ఉత్తరాంధ్రకు ఇంత ద్రోహం చేస్తున్న బిజెపి గురించి, తన గంట ఉపన్యాసంలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. పైగా తనకు మోడీతోనూ, అమిత్ షాతోనూ మంచి సంబంధాలున్నాయని గొప్పగా చెప్పుకున్నారు. మరి అలాంటప్పుడు, తన పలుకుబడిని ఉపయోగించి, స్టీల్ ప్లాంట్ అమ్మకం నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేలా చేయవచ్చు కదా! ఎవరు ఆపేరు? ఎందుకు చేయడం లేదు? విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు వెంటనే చేపట్టేలా చూడవచ్చు కదా! రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకపడ్డ ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, చట్ట ప్రకారం వివిధ సంస్థల నిర్మాణం చేపట్టకపోతే ఉరుకునేది లేదని గట్టిగా చెప్పొచ్చు కదా! ఇవేవీ చేయకుండా తిరిగి ద్రోహం చేస్తున్న ఆ బిజెపి చంక ఎక్కడం ఏ రకంగా రాష్ట్రానికి మేలు చేస్తుందో అర్థం చేసుకోలేని అమాయకులా ప్రజలు? మోడీ ప్రభుత్వం ఇచ్చిన రోడ్ మ్యాపుతో ముందుకు పోవడం అంటే రాష్ట్రానికి మరింత అన్యాయం చేయడమే. దీనికేనా జనసేనాని ఉన్నది. రాష్ట్రాభివృద్ధి సాధించడమా? మోడీకి సేవ చేయడమా? వీరి రోడ్ మ్యాపు రూట్ ఎటు అన్నది స్పష్టంగా తెలుస్తూనే ఉంది. నేడు రాష్ట్రంలోని ఈ మూడు పార్టీలూ, ఒక పక్క వారిలో వారు కలహించుకుంటూ, మరో పక్క అసలు నేరస్తులయిన మోడీ ప్రభుత్వానికి దాసోహమవడం రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేయడమే.

# ఉపాధ్యాయునితోనే ఉత్తమ బోధనాభ్యసన

పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లు వద్దని యునెస్కో రిపోర్టు సూచిస్తుండగా... ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లను తప్పనిసరిగా వినియోగించాల్సిన పరిస్థితి. ఉపాధ్యాయులకు బదులుగా సాంకేతికతను ఉపయోగించడం సరైనది కాదు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి, నాణ్యమైన ఉపాధ్యాయ వర్గాన్ని అందించడం ద్వారా బోధనాభ్యసన మెరుగుపడాలి. సాంకేతిక పరికరాలు ఉపాధ్యాయులకు సహాయకారిగా మాత్రమే ఉండాలనే యునెస్కో సూచనలను పరిగణన లోకి తీసుకుని భవిష్యత్ విద్యారంగ ప్రణాళికలు రూపొందించాలి. విద్యారంగంలో సాంకేతికత కోవిడ్ కాలంలో విస్తృతంగా ఉపయోగించబడింది. ఆ సమయంలో విద్యారంగం దెబ్బతినకుండా డిజిటల్ విధానం ఆదుకుంది. కానీ ఆధునిక సాంకేతికత అందుబాటులో లేక కోట్లాది మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారు. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు మెరుగుపడ్డాక కూడా సాంకేతికతను ఉపయోగించడం మనం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో 14 దేశాలలో చదువులపై సాంకేతిక రంగ ప్రభావాన్ని అధ్యయనం చేసిన యునెస్కో ఇటీవల 'గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్-2023'ను విడుదల చేసింది. ఈ సందర్భంగా యునెస్కో డైరెక్టర్ జనరల్ ఆడ్రే అజూలే స్పందిస్తూ- ఏ సాంకేతిక సాధనం కూడా ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాదు. విద్యార్థుల అభ్యసనానికి సాంకేతిక సాధనాలు అదనపు వనరులుగా మాత్రమే ఉండాలి. అది విద్యాభ్యసన మెరుగుదలకు ఉపయోగపడేలా ఉండాలి. నేటి తరం విద్యార్థికి సాంకేతికత లేకపోయినప్పటికీ జీవించడమెలాగో నేర్పించాలి-అని కోరారు. ఈ అధ్యయనంలో వచ్చిన ఫలితాల ఆధారంగా భవిష్యత్ విద్యా ప్రణాళికలను ప్రకటించాలని ప్రపంచ దేశాలలోని విద్యారంగ నిపుణులు, విద్యా ప్రణాళికా రచయితలను కోరారు. స్మార్ట్‌ఫోన్ల ద్వారా విద్యాబోధన వలన లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుంది. విద్యార్థి కేంద్రంగా ఉపాధ్యాయుల బోధన ఉండాలి. డిజిటల్ పరికరాల అతి వినియోగం వలన విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు చోటుచేసుకుని అతిగా స్పందించడం పెరిగింది. డేటా సురక్షితం కాకపోవడంతో సైబర్ నేరాలు పెరిగాయి. విద్యార్థులలో ఏకాగ్రత, స్థిరంగా ఆలోచించే తత్వం దెబ్బ తింటుంది. విద్యార్థులలో డిజిటల్ అసమానతలు పెరిగిపోతున్నాయి. డిజిటల్ విద్యా వనరులు అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయి. 31 శాతం మందికి కనీసం డిజిటల్ విద్య అందుబాటులో లేదు. విద్యార్థి-ఉపాధ్యాయుల మధ్య ఉండాల్సిన కనీస కమ్యూనికేషన్ కూడా దిగజారిపోతుంది. దీనిని నిలువరించని పక్షంలో భవిష్యత్తులో అతిగా సాంకేతికతను ఉపయోగించే విద్యార్థి, సృజనాత్మక ఆలోచనలు కోల్పోయి, నిత్య జీవితంలో యాంత్రికంగా మారిపోయే దుస్థితి ఉంది...అంటూ యునెస్కో నివేదిక పలు హెచ్చరికలు కూడా చేసింది. యునెస్కో నివేదిక కొన్ని సిఫార్సులను సైతం చేసింది- ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకునే సందర్భంలో వాణిజ్య ప్రయోజనాలతో పాటు సామాజిక లాభాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. స్వల్పకాలిక ప్రయోజనాల కంటే, దీర్ఘకాలిక నష్టాలను లెక్కవేయాలి. డిజిటల్ విధానాన్ని ఉపయోగించే సందర్భంలో విద్యార్థుల, ఉపాధ్యాయుల వ్యక్తిగత డేటా గోప్యత, భద్రతకు చట్టాలు చేయాలి. విద్యార్థుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయకుండా జాగ్రత్త పడాలి.



విద్యారంగంలో సాంకేతికతను విద్యార్థుల అభ్యసన మెరుగుపడేందుకు ఉపయోగించాలి. ఉపాధ్యాయులకు డిజిటల్ సాంకేతికత సహకారిగా మాత్రమే ఉండాలి. ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయంగా మారకుండా జాగ్రత్తపడాలి. తరగతిలో స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించివేయాలని సూచించింది.

**బోధనలో సాంకేతిక సరైనదేనా ?**

డిజిటల్ విద్యా విధానం వలన చదువులు మెరుగు పడ్డాయని చెప్పడానికి నేటికీ బలమైన అధ్యయనం లేదు. విద్యార్థులలో ఆలోచనాశక్తిని కట్టడి చేసే విధానంగా సాంకేతికత నిలుస్తుంది. సృజనాత్మకతను కోల్పోయేట్టు చేస్తుంది. లెర్నింగ్ బై డూయింగ్‌కు ఇది పూర్తి విరుద్ధం.

**అందరికీ సమానంగా అందుతుందా ?**

డిజిటల్ సాంకేతిక పరికరాలు అత్యంత ఖరీదైనవిగా ఉన్నాయి. పైగా ఇవి ప్రతి 36 నెలలకు అప్‌గ్రేడ్ కావడమో లేదా కొత్తవి రావడమో జరుగుతుంది. ఈ క్రమంలో డిజిటల్ విద్య కొందరికే అందుబాటులో ఉంటున్న సంగతి కోవిడ్-19 కాలంలో మన అనుభవంలోకి వచ్చిందే.

**డిజిటల్ విద్యా విధానంలో బోధనాభ్యసనాన్ని కొలవగలమా ?**

సాంకేతిక రంగంలో అభ్యాస ప్రక్రియ (లెర్నింగ్ ప్రాసెస్) ఒకవైపు నుంచే ఉంటుంది. రెండవ వైపు స్తబ్దుగా ఉండటం వలన లెర్నింగ్ ప్రాసెస్‌ను సాంకేతిక పరంగానే అంచనా వేయగలం. అంతేగానీ పూర్తి స్థాయి అంచనా వేయలేం. నాణ్యతను అంచనా వేయలేం.

**సుదీర్ఘకాలం నిలబడగలిగేనా ?**

విద్యా రంగంలో సాంకేతికతను ఉపయోగించడం వలన విద్యాభ్యసనం సుదీర్ఘకాలం నిలబడుతుందని చెప్పగలిగే అధ్యయనాలు నేటికీ అందుబాటులో లేవు. సాంకేతికతో వ్యక్తిగత వెసులుబాటు బాగున్నా సామాజికంగా అది కలిగించే దుష్పరిణామాలను దృష్టిలో ఉంచుకొని విద్యావిధాన నిర్ణయాలు తీసుకోవాలని యునెస్కో నివేదిక ప్రపంచ దేశాలకు సూచించింది. గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్ట్-2023 సూచనలను తక్షణమే అమలు చేయడానికి ఫ్రాన్స్, ఫిన్లాండ్, నెదర్లాండ్స్ దేశాలు అంగీకరించడం మంచి పరిణామంగా చెప్పవచ్చు. చైనాలో ఇప్పటికే బోధనలో సాంకేతికతను 30 శాతం మించకుండా కట్టడి చేయడం జరిగింది. మిగిలిన ప్రపంచ దేశాలు ఆ దిశగా ముందడుగు వేస్తాయని ఆశిద్దాం. ఏ దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా విద్యారంగంలో సాంకేతికత బోధన మెరుగుదలకు మాత్రమే ఉపయోగపడాలి. దీనితోపాటు ఆన్‌లైన్ విద్య అనేది బోధనలో అభ్యసనలో అదనపు వనరుగా వుండాలి. ఆంధ్రప్రదేశ్‌లో గత రెండు సంవత్సరాలుగా విద్యారంగంలో సాంకేతికతకు పెద్ద పీట వేయడం చూస్తున్నాం. దీనికంటే రెండు సంవత్సరాల ముందు నుంచే యాప్‌ల పేరుతో నిరంతరం పాఠశాల, ఉపాధ్యాయుల, విద్యార్థుల సమాచార సేకరణ జరుగుతున్నది. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ముఖ ఆధారిత హాజరు, విద్యార్థుల మార్కుల నమోదు చేయాల్సి వుంటోంది. ఇవిగాక పాఠశాలలో టాయిలెట్లు, గుడ్డు, చిక్కీ, బియ్యం వంటి నిరంతర రోజువారీ అంశాలను ఉపాధ్యాయులే నమోదు చేయాల్సి వస్తున్నది. వీటివలన ప్రాథమిక పాఠశాలల్లో విలువైన బోధనా సమయాన్ని కోల్పోతున్నాం. మూడవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు టోఫెల్ ప్రోగ్రామ్, అదే విధంగా ఐఎఫ్‌పి (ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)ను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అమలుకు తెచ్చారు. దేశం మొత్తం మీద పాఠశాలల్లో 25,000 ఐఎఫ్‌పిలు వాడుకలో వున్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే 15,694 పాఠశాలల్లోని 30,230 క్లాస్‌రూములకు ఐఎఫ్‌పిలను అందించారు. అదే విధంగా 3, 4, 5 తరగతులకు స్మార్ట్ టీవీలు అందించారు. ఎ.పి ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. ఈ ఐఎఫ్‌పిల వినియోగానికి సంబంధించి రాష్ట్రంలో ఉపాధ్యాయులందరికి జులై మొదటి వారంలో రెండు రోజుల పాటు అందుబాటులో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఐఎఫ్‌పిలకు బైజూస్ కంటెంట్‌ను జోడించి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించాలని శిక్షణా సమయంలో చెప్పారు. తరగతి గదిలో ఐఎఫ్‌పిల ద్వారా బోధన వల్ల ఉపాధ్యాయులు పాసివ్‌గా ఉండ్డే పరిస్థితి ఏర్పడుతుంది. రోజులో ఎక్కువ భాగం ఐఎఫ్‌పిలను విద్యార్థి చూడటం వలన మొదట్లో ఉన్న ఇంట్రెస్ట్ క్రమేపీ తరుగుతుంది. దీనికి తోడు కొంతమంది ఉపాధ్యాయులు టెక్నాలజీ సమర్థవంతంగా ఉపయోగించలేక పోవచ్చు. విద్యార్థులు అతిగా స్క్రీన్‌లను చూడటం వలన కంటి సమస్యలు తలెత్తే పరిస్థితి ఏర్పడుతుంది. గత అయిదు సంవత్సరాలుగా ఒక డిఎస్‌సి నోటిఫికేషన్ వేయలేదు. పైగా ప్రభుత్వం జీవో 117 ద్వారా పాఠశాలల విలీనం చేసింది. దీనివలన రాష్ట్రంలోని 3 జిల్లాలలో తప్ప మిగిలిన అన్ని జిల్లాలలో ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా వున్నట్టు కన్పించసాగాయి.

నాణ్యమైన ఉపాధ్యాయుల నియామకం చేయకుండా ఉన్నత పాఠశాలల్లో టిపిఆర్‌ను పెంచి ఉపాధ్యాయులపై తీవ్రమైన భారం పెంచడం, పర్యవేక్షణలతో ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడికి గురిచేయడం విద్యా రంగానికి మంచిది కాదు. పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లు వద్దని యునెస్కో రిపోర్టు సూచిస్తుండగా... ఆంధ్రప్రదేశ్ లోని పాఠశాలల్లో స్మార్ట్‌ఫోన్లను తప్పనిసరిగా వినియోగించాల్సిన పరిస్థితి. ఉపాధ్యాయులకు బదులుగా సాంకేతికతను ఉపయోగించడం సరైనది కాదు. ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి, నాణ్యమైన ఉపాధ్యాయ వర్గాన్ని అందించడం ద్వారా బోధనాభ్యసన మెరుగుపడాలి. సాంకేతిక పరికరాలు ఉపాధ్యాయులకు సహాయకారిగా మాత్రమే ఉండాలనే యునెస్కో సూచనలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్ విద్యారంగ ప్రణాళికలు రూపొందించాలి.

# అన్నీ గుప్పిట్లోకే..!

ఢిల్లీ సేవల చట్టం పేరిట ఆ తీర్పును, దాని స్ఫూర్తినీ విచ్ఛిన్నం చేసి ఢిల్లీ ప్రజలకూ, సమాఖ్య విధానానికి అన్యాయం చేసినవారు, ఎన్నికల సంఘం విషయంలో సుప్రీం తీర్పును గౌరవిస్తారనుకోవడం భ్రమ. స్వతంత్ర వ్యవస్థలుగా ఉండాల్సిన వాటిని రాజకీయ ఆయుధాలుగా మార్చేస్తున్నవారు రాష్ట్రపతి నుంచి శాసనమండలి వరకూ ప్రతీ ఎన్నికనూ నిర్ణయించే, పర్యవేక్షించే ఒక రాజ్యాంగ వ్యవస్థను దానిమానాన సర్వస్వతంత్రంగా వదిలేస్తారా? రాజ్యాంగ నిర్మాతలకు రాబోయే ప్రమాదం ఎందుకు తెలియలేదో ఊహకు అందదు కానీ, ప్రధాన ఎన్నికల కమిషనర్, కమిషనర్ల నియామకాలు, ప్రక్రియలకు సంబంధించి రాజ్యాగంలో దిశానిర్దేశం లేకపోయింది. ఈ దేశానికి నిరంతరం నీతిమంతులు, రాజనీతిజ్ఞులే ప్రధానులవుతారని రాజ్యాంగకర్తలు భ్రమపడినట్టుంది. అందుకే కాబోలు, ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గం సలహా మేరకు రాష్ట్రపతి ఈ నియమకాలు చేస్తారని 342వ అధికరణ ఓ మాట చెప్పి వదిలేసింది. పార్లమెంటు ఓ చట్టం చేసుకోవచ్చునని మాటమాత్రంగా సూచించినా ఆ దిశగా ప్రయత్నించేంత ఔదార్యం మన పాలకులకు లేకపోగా, సదరు అధికరణ కల్పించిన వెసులుబాటుతో అధికారపక్షమే నచ్చినవారిని నియమించుకుంటూ వస్తున్నది. ఈ కారణంగానే వీరి నియమకాలు, అర్హతలు ఇత్యాది అంశాలను సవాలు చేస్తూ, మొత్తంగా ఎన్నికల సంఘాన్ని ప్రక్షాళించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై మార్చిలో సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య ప్రియులకు ఎంతో సంతోషం కలిగించింది. మాజీ ఎన్నికల కమిషనర్లు కూడా తీర్పును స్వాగతించారు, మంచిని మెచ్చుకున్నారు. నియామకం నుంచి నిర్వహణ వరకూ అంతా కార్యనిర్వాహక వర్గం చేతుల్లోనే ఉన్నప్పుడు కమిషనర్లు స్వతంత్రంగా, అవసరమైన సందర్భాల్లో దృఢంగా వ్యవహరించలేని స్థితి ఉంటుంది కనుక, ఆ విధానంలో మార్పురావాలన్నది సుప్రీంకోర్టు తీర్పు సారాంశం. రాజకీయపార్టీలు కమిషనర్ల నియామకాన్ని అనుమానించడం, వారి నిర్ణయాలను విమర్శించడం అనాదిగా ఉన్నదే. కమిషనర్ల నియామకాల్లో చీఫ్ జస్టిస్ పాత్ర ఉండాలని అద్వానీ అన్నది కూడా అందుకే. ఎన్నికలు స్వేచ్ఛగా స్వతంత్రంగా జరిగినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యానికి గౌరవం, విలువ చేకూరుతాయి. అలా జరగాలన్నా, జరిగాయన్న నమ్మకం ప్రజలకు, రాజకీయపార్టీలకు కలగాలన్నా కమిషనర్ల నియామకంలో అధికారపక్షం పాత్ర పరిమితంగా ఉండాలి. అధికారపక్షం నుంచి ప్రధానమంత్రి, విపక్షం నుంచి దాని నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కలిసి కూచొని చేపట్టే నియామకాలు కనీసం గతంతో పోల్చినా అర్హత, నైపుణ్యం, రాజకీయ తటస్థత ఇత్యాది విషయాల్లో మరింత ఉన్నతంగా ఉంటాయి కనుకనే సుప్రీంకోర్టు ఆ దిశగా ఓ ప్రయత్నం చేసింది. ఆ తీర్పులోని సదాశయాన్ని నెరవేర్చేందుకు వీసమెత్తు ప్రయత్నించకుండా, తీర్పు స్ఫూర్తిని వమ్ముచేయడమే విషాదం. సాధ్యమైనంత వేగంగా చట్టం చేయండన్న కోర్టు మాటతో రాబోతున్న ఈ చట్టంలో చీఫ్ జస్టిస్ స్థానాన్ని ప్రధాని నియమించే ఓ మంత్రితో భర్తీ చేయడం నియమకాలను చట్టబద్ధంగా అపహాస్యం చేయడమే. సెర్చి కమిటీలో ఉన్న ముగ్గురు కేంద్రప్రభుత్వ అధికారులు ఐదుగురు అభ్యర్థుల పేర్లను సూచిస్తే ప్రధాని నాయకత్వంలోని సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తుంది. కేంద్రకార్యదర్శికి సమానస్థాయివారు పదవులకు అర్హులన్న నియమాన్ని అటుంచితే, సౌశీల్యం, సమగ్రత, ఎన్నికల పరిజ్ఞానం అనే అంశాలను ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారో తెలియదు, అవి ప్రధాని విజ్ఞతకు సంబంధించిన అంశాలని అర్థం. ప్రస్తుత పరిస్థితి మాదిరిగా లోక్‌సభలో గుర్తింపు పొందిన విపక్షనాయకుడంటూ ఎవరూ లేకపోతే, అతిపెద్ద విపక్షపార్టీ నాయకుడికి సెలక్షన్ కమిటీలో స్థానం ఉంటుది నిజమే. కానీ, సెలక్షన్ కమిటీలో ఒక స్థానం భర్తీకానంత మాత్రాన (అంటే, విపక్షనాయకుడు లేకున్నా) నామినేట్ చేసిన పోస్టులో అర్హతల లోటున్నా (అంటే, కేంద్రమంత్రి కాకున్నా) ఈ నియామకాలు చెల్లుతాయన్న సడలింపులు ఎందుకో తెలియదు. పైగా సెర్చి కమిటీ సూచించిన ఐదుపేర్లకు ఆవల ఉన్నవారిని కూడా ఎంపిక చేసుకొనే అధికారం సెలక్షన్ కమిటీకి ఉన్నదట.

# సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్న చేనేత ప్రదర్శన



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. చేనేత సంస్కృతి సంప్రదాయాల ఆలంబన గా ఏర్పాటు చేసిన ఈ ఎక్స్ పో విజయవాడ వాసుల ఆదరణను చూరగొంటుండగా, సరికొత్త డిజైన్లతో రూపొందించిన చేనేత వస్త్రాలు స్టాళ్లలో అదరహో అనిపిస్తున్నాయి. పటమట యన్ టి ఆర్ సర్కిల్ సమీపంలోని మేరిస్ స్టెల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన శనివారం తో ముగియనుంది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన చీరాల, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి పట్టుచీరలతో పాటు, ఒకటా రెండా వందలాది డిజైన్లతో ప్రత్యేకించి యువతను ఆకర్షించే విధంగా రూపుదిద్దిన చేనేత వస్త్రాల ప్రదర్శన చిన్నా పెద్దా అందరినీ ఆకర్షిస్తుంది. చేనేత ఉత్పత్తులను నేటి యువతకు చేరువ చేసే లక్ష్యం దిశగా ఈ ప్రదర్శన సాగుతోంది. చేనేత వస్త్రాలంటే వయోజనులకే అన్న నానుడికి ముగింపు పలుకుతూ, చేనేత ప్రేమికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన నూతన డిజైన్ల వస్త్ర శ్రేణి ఫలితంగా కోనుగోలు దారుల అందచందాలు రెట్టింపు అయ్యాయంటే ఎటువంటి ఆశ్చర్యం లేదు. ప్రదర్శన మునుపెన్నడూ చూడని ఆదరణను చూరగొంటుండగా, చేనేత వస్త్రాలు అందంతో పాటు హుందాతనాన్నిఇస్తాయని, ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా అనుకూలమైనవని నేతన్నలు వెల్లడిస్తున్నారు. ప్రత్యేక శ్రద్ధతో చేనేత కళను ప్రోత్సహిస్తూ ఈ రంగాన్ని స్వయం సమృద్ధి బాటలో నడిపించేలా తమకు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహకారం అందుతోందని తెలిపారు. రాష్ట్ర చేనేత వస్త్ర శ్రేణికి ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు లభించేలా కాలానుగుణ ఫ్యాషన్ల మేరకు నూతన వెరైటీలు అందుబాటులో ఉంచామని చేనేత శాఖ అదనపు సంచాలకులు శ్రీకాంత్ ప్రభాకర్ అన్నారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన ఆప్కో స్టాల్ లో ప్రత్యేక రాయితీలు అమలవుతున్నాయన్నారు. ప్రస్తుత మార్కెట్ పోకడలకు అనుగుణంగా చేనేత ఏజెన్సీలు, నేత కార్మికులు వినూత్న డిజైన్లతో తమ విభిన్న ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించడానికి ఒక వేదికను అందించటమే ధ్యేయంగా చేనేత ప్రదర్శనలను నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభాకర్ చేనేత సంఘాల ప్రతినిధులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. గుంటూరు సంయుక్త కలెక్టర్ రాజకుమారి, మంగళగిరి పురపాలక సంఘం కమీషనర్ శారద దేవి తదితరులు చేనేత ప్రదర్శనను సందర్శించారు. కార్యక్రమంలో ఆప్కో జిఏంలు నాగేశ్వర రావు, తనూజా రాణి, కన్నబాబు, మార్కెటింగ్ అధికారి వెంకట రమణ పాల్గొన్నారు.

# జౌళి పరిశ్రమకు నిపుణులను అందిస్తున్న ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీ

**మెరుగైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందిస్తున్న మూడున్నరేళ్ల పాలిటెక్నిక్ కోర్సు**

**చివరి సంవత్సరంలోనే పారిశ్రామిక శిక్షణతో పాటు స్టైఫండ్**

**టెక్స్ టైల్ టెక్నాలజీ కోర్సు ద్వారా గణనీయమైన ప్రారంభ వేతనాలు**

**ప్రారంభం అయిన పాలిటెక్నిక్ ప్రవేశాల ప్రక్రియ**




గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: వ్యవసాయం తరువాత దేశంలో రెండో అతిపెద్ద ఉపాధి రంగంగా ఉన్న జౌళి పరిశ్రమకు నిపుణులను అందించటంలో గుంటూరులోని గవర్నమెంట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలలో జౌళి పరిశ్రమ ఒకటిగా ఉండగా, మూడున్నర సంవత్సరాల పాలిటెక్నిక్ (టెక్స్ టైల్ టెక్నాలజీ) కోర్సు ద్వారా ఈ సంస్థ నిపుణులను అందిస్తోంది. గుంటూరు కేంద్రంగా 1986లో స్థాపించబడిన ఈ పాలిటెక్నిక్, 1997 నాటికి స్వయం ప్రతిపత్తి కలిగిన విద్యా సంస్థగా రూపుదిద్దుకుంది. నిజానికి జౌళి రంగం నిపుణుల కొరత ఎదుర్కుంటున్న నేపథ్యంలో ఈ కోర్సుకు అత్యంత ప్రాధాన్యత ఉంది. కోర్సు పూర్తి చేసిన మరుక్షణం కనీసం రూ. 20,000 ప్రారంభవేతనంకు అవకాశం ఉండగా, 2023 పాలిసెట్ లో అర్హత సాధించిన వారికి ఈ కోర్సులో అవకాశం కల్పించనున్నట్లు సంస్థ ప్రిన్సిపల్ కె.వి. రమణ బాబు, శాఖాధిపతి కె. మహమ్మద్ తెలిపారు. ఈ డిప్లమా కోర్సులో సంస్థ విద్యార్థులు జౌళి రంగంలోని స్పిన్నింగ్, వీవింగ్, కెమికల్ ప్రాసెసింగ్, టెస్టింగ్, ఆధునిక టెక్నికల్ టెక్స్ టైల్, ఆపెరల్ మ్యానుఫ్యాక్చరింగ్ వంటి విభాగాలలో సాంకేతిక నైపుణ్యతను సాధించి జాతీయ స్థాయి పోటీని తట్టుకునే విధంగా తీర్చిదిద్దబడతారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అందించే క్రమంలో నిరంతరం సిలబస్ ను ఆధునికరించడంతోపాటు, ఒక సంవత్సరం పాటు ప్రత్యేక పారిశ్రామిక శిక్షణను అందించి నెలకు 7000 రూపాయల స్టైఫండ్ సైతం ఇస్తుండటం ఇక్కడి విశేషం. అనుభవజ్ఞులైన లెక్చరర్ల చే విద్యాబోధన, సంబంధిత ల్యాబ్లో ప్రాక్టికల్స్, ఇండస్ట్రియల్ ట్రైనింగ్, పరిశ్రమ ప్రముఖుల ద్వారా సెమినార్స్ అందిస్తూ సమగ్ర శిక్షణ అందించే సంస్థగా గవర్నమెంట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీ ప్రత్యేక పాత్రను పోషిస్తోందని ప్రిన్సిపల్ రమణ బాబు వివరించారు. పూర్వ విద్యార్థుల ద్వారా ప్రేరణ సదస్సులు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ చివరి సెమిస్టర్ పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థికి సగటున రెండు నుండి మూడు సంస్థలలో రూ. 18,000 నుండి 20,000 రూపాయల జీతభత్యాలతో ఉద్యోగాలను ఆఫర్ చేస్తున్నాయి. పది సంవత్సరముల లోపు అనుభవంతోనే మెరుగైన జీతంతో మేనేజ్మెంట్ స్థాయి కెరీర్ ను అందుకునేందుకు ఈ రంగం దోహదపడుతుందనటంలో ఎటువంటి సందేహం లేదు. వీలవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ రంగం దేశంలో 10 కోట్ల మందికి ఉపాధిని అందిస్తుండగా, ప్రపంచంలో మన దేశం జౌళి పరిశ్రమ పరంగా ప్రగతి సాధిస్తోంది. తెలుగు రాష్ట్రాల మిల్లులలోనే కాక కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలలోని ప్రముఖ పరిశ్రమలలో ఈ సంస్థ విద్యార్థులు అనుభవానికి అనుగుణంగా మూడు లక్షల వరకు జీతంతో జనరల్ మేనేజర్, టెక్నికల్ మేనేజర్, మిల్ మేనేజర్, గ్రూప్ మేనేజర్ వంటి అత్యుత్తమ స్థాయి హోదాలలో రాణిస్తున్నారు. పదవ తరగతి తరువాత డిప్లమాని అర్హతగా కెరియర్ పిరమిడ్ లో అత్యున్నత స్థాయి సాధించటం ఒక్క టెక్స్ టైల్ టెక్నాలజీ కోర్స్ తోనే సాధ్యం అనటం అతిశయోక్తి కాదు. ఈ సందర్భంగా రమణ బాబు మాట్లాడుతూ అత్యధిక ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నప్పటికీ అవగాహన లేమి వల్ల విద్యార్థులు అపోహలలో ఉన్నారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు 300 పైచిలుకు జౌళి మిల్లులలో ప్రతి సంవత్సరం వందలాది నిపుణులు అవసరమైనప్పటికీ కనీసం 50 మంది కూడా జాబ్ మార్కెట్లో అందుబాటులో ఉండటం లేదన్నారు. పాలిటెక్నిక్ అడ్మిషన్లు ప్రారంభం అయిన నేపథ్యంలో విద్యార్థులు గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్స్ టైల్ టెక్నాలజీ సంస్థలో డిప్లమా ఇన్ టెక్స్ టైల్ టెక్నాలజీ కోర్సును ఎంచుకోవాలన్నారు. డిప్లమో తర్వాత బీటెక్, ఎంటెక్, పిహెచ్ డి వంటి విద్యార్హతలు సాధించి ప్రముఖ విద్యాసంస్థలలో లెక్చరర్లు, ప్రొఫెసర్లుగా, పరిశోధన సంస్థల్లో శాస్త్రవేత్తలుగా రాణించగలు తారన్నారు. బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశాలు ప్రముఖ ఆర్థిక వ్యవస్థలుగా ఎదగడానికి టెక్స్ టైల్ రంగంలో సాధించిన అభివృద్ధే కారణమని ఆర్థిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అన్ని వనరులు కల మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నాయి. ఫలితంగా ముమ్ముందు దేశంలో టెక్స్ టైల్ రంగంలో విద్యా, ఉద్యోగ, పారిశ్రామిక, ఎగుమతుల విభాగాలలో అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. ఈ కోర్సు చదివిన వారు అతి తక్కువ ఉండటం వలన ప్రతి విద్యార్థికి మరింత డిమాండ్ ఏర్పడి జీతభత్యాలలో కూడా పురోగతి నమోదు అయ్యే అవకాశం ఉంది. ఇతర వివరములకు 9848372886, 8500724006 నంబర్ల ను సంప్రదించవచ్చు.

# ఘనంగా నా మట్టి నా దేశం కార్యక్రమం





గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: :భారత ప్రభుత్వం క్రీడా మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర గుంటూరు సహకారంతో స్థానిక సిమ్స్ కాలేజీ ఆఫ్ ఫీజియోథెరపీ కాలేజిలో శనివారం ఈ నెల 9వ తేదీ నుండి 15 వ తేదీ వరకు జరుగుతున్న నా మట్టి నా దేశం, మట్టికి ప్రమానాలు, వీరులకు వందనాలు, మన అమర వీరుల సంస్మరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వీరులకు వందనం, జాతీయ జండా ఆవిష్కరణ, మేరీ మాటి-మేరా దేశ్ ప్రతిజ్ఞ, అమరవీరులకు ఘన నివాళులు వారి గుర్తుగా మొక్కలు నాటడం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సమీపిస్తున్న సమయంలో ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో భాగస్వాములు ఉండడం గొప్ప వరమని ఆమె పేర్కొన్నారు. సిమ్స్ కాలేజీ ఆఫ్ ఫీజియోథెరపీ కాలేజి ప్రిన్సిపాల్ డా. క్రిస్టీ కిరణ్ గొర్రు మాట్లాడుతూ ఈ నేల తల్లి లేనిదే మన మనుగడ లేదని దాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాము ఆఫీసర్ డా బి సత్య హవీలా మరియు పెద్ద ఎత్తున విద్యార్థులు ఉత్సాహముగా పాల్గొన్నారు

# మాకు కనీస సౌకర్యాలు కల్పించండి..




ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం వారం వారం సమీక్షల మీద ఉన్న శ్రద్ధ.. ఉద్యోగులకు నిధులు, కనీస సౌకర్యాలు కల్పించడంపై ఉంటే బాగుండేది అని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ ఉద్యోగుల సంఘం అన్నారు..ఎంఆర్ఓ కార్యాలయాలకు సరిపడా సిబ్బంది, నిధులు, కనీస సౌకర్యాలు లేవు.. నూతన జిల్లా, డివిజన్ కార్యాలయాలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది అని ఆరోపించారు. అద్దె వాహనాలకు నెలకు 35 వేల రూపాయలకు బదులు పది నుంచి పన్నెండు వేల రూపాయలు మాత్రమే చెల్లింపులపై ప్రభుత్వం కల్పించుకోవాలి అని వారు కోరారు..రీ -సర్వే కొరకు లక్షలు ఖర్చు పెట్టాం.. చెల్లింపులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ ఉద్యోగుల సంఘం నేతలు అన్నారు. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు జిల్లాలకు వస్తే, కనీసం ప్రోటోకాల్ బడ్జెట్ క్రింద ఒక్క రూపాయి లేదు అని వారు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతున్నా.. నేటికి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చెయ్యకపోవడం శోచనీయం అని ఉద్యోగుల సంఘం నేతలు పేర్కొన్నారు. పని భారం, మానసిక ఒత్తిడితో పాటు ఆర్థిక ఒత్తిడితో రెవిన్యూ ఉద్యోగులు సతమతమవుతున్నారు అని వారు ఆరోపించారు..ఇప్పటికైన ప్రభుత్వం వెంటనే రెవెన్యూ ఉద్యోగులకు కనీస వసతులతో పాటు.. బడ్జెట్ ను విడుదల చేయాలని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కొవాల్సి వస్తుందని ఉద్యోగ సంఘం నేతలు హెచ్చరించారు..

# పోలీసుల గృహనిర్బంధంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్: ప్రజాపాలన ప్రతినిధి: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు గృహనిర్బంధం చేశారు. టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ గన్ పార్క్ వద్ద ఇవాళ ఆయన సత్యాగ్రహ దీక్షను తలపెట్టారు. ఈ క్రమంలో ప్రవీణ్ కుమార్‌ను కలిసి దీక్ష వివరాలు అడిగిన పోలీసులు.. అనంతరం ఇంట్లోనే నిలువరించారు. పార్టీ నేతలు, కార్యకర్తలను ఇంట్లోకి అనుమతించడం లేదు. దీంతో ఇంట్లోనే తన దీక్షను కొనసాగిస్తానని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని వెల్లడించారు..

# స్వచ్ఛ ఆంధ్రా కార్పోరేషన్ ఎండిగా గంధం చంద్రుడు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: :సీనియర్ ఐఎఎస్ అధికారి గంధం చంద్రుడు శుక్రవారం ఎపి స్వచ్ఛ ఆంధ్రా కార్పోరేషన్ ఎండిగా బాధ్యతలు స్వీకరించారు. స్టడీ లీవ్ తరువాత పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న చంద్రుడుకు ప్రభుత్వం తాజాగా ఈ బాధ్యతలు అప్పగించింది. 2010 బ్యాచ్ కు చెందిన గంధం చంద్రుడు ఇప్పటి వరకు పలు కీలక బాధ్యతలను పోషించారు. గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ గా, అనంతపురం కలెక్టర్ గా ఆయన చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రత్యేకతను ఆపాదించుకున్నాయి. స్వచ్ఛ ఆంధ్రా కార్పోరేషన్ లక్ష్యాల సాధనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా గంధం చంద్రుడు అన్నారు.

# కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంధాలయ దినోత్సవం




శ్రీకాకుళం :ప్రజాపాలన ప్రతినిధి: నగరంలోని ప్రముఖ కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ గ్రంధాలయ దినోత్సవంను నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బి ఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె. శివ శంకర్ లు డా.. ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూల మాల వేసి అంజలి ఘటించారు. శివ శంకర్ మాట్లాడుతూ ఒక కళాశాలకు లైబ్రేరి హృదయం వంటిది అని దాన్ని నిర్వహించే లైబ్రేరియన్ చాలా ముఖ్యమైన వారు అని అన్నారు. అదేవిధంగా రంగనాథన్ గ్రంథాలయాలు కోసం చేసిన సేవలను కొనియాడారు. రంగనాథన్ ప్రవేశ పెట్టిన ఫైవ్ లా స్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఒక ముఖ్య గ్రంథం వంటిదన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి రంగనాథన్ జయంతిని జాతీయ గ్రంధాలయ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. కళాశాల లైబ్రేరియన్ కమల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినిలు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నేటి యువత పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ మజ్జి శ్రీనివాసరావు ,అధ్యాపక సిబ్బంది పాల్గోన్నారు.

# మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కట్టెబోయిన అనిల్ కుమార్.



గుర్రంపోడు:ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఏ కే ఫౌండేషన్ భవిష్యత్తు కార్యక్రమాల బ్లూ ప్రింట్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మేధావి,విద్యావంతుడు కట్టెబోయిన అనిల్ కుమార్ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందజేయడం స్ఫూర్తిదాయకం, అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీలో అనిల్ కుమార్ లాంటి చురుకైన యువతకు మంచి ప్రాధాన్యత ఉందని పార్టీ తన సేవలను గుర్తిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ కంపెనీ ప్రతినిధులు, మాదగోని మల్లికార్జున్ గౌడ్,అర్జున్,నరేష్,వెంకట్,మన్నెం కోటి,మోహనాచారి తదితరులు పాల్గొన్నారు.

# నల్లజర్ల గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం




నల్లజర్ల ప్రజా పాలన ప్రతినిధి: గ్రామం హై స్కూల్ నందు ఆఫ్రో సంస్థ మరియు మోండలీజ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయం యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యువతకు గ్రీన్ స్కిల్స్ పై అవగాహన కల్పించి వారి యొక్క ఆలోచనలు భవిష్యత్తు లో స్థిరత్వం గల ప్రపంచం వైపు ఉండాలని, అభివృద్ధి పదంలో నడవాలని యువత కు చూపించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా యువతకు వ్యాస రచన పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి అతిధులు ద్వారా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీపీవో - డాక్టర్ సూర్య చక్రవేణి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ - సిరాజ్, ఎస్.బి.సీ.సీ కోఆర్డినేటర్ - టీ.ఎన్. స్నేహాన్, హెచ్.వో - యం. భవిత, స్కూల్ ప్రిన్సిపాల్ - సి.హెచ్. కోమల చిత్ర, మో%శీ%డలీజ్ కంపెనీ - రవీంద్ర, మనోజ్, ఆఫ్రో సంస్థ - డి.యం సురేష్ %ы% పి.సి నాగరాజు, ఫీల్డ్ ట్రైనర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడమైనది.

## కష్టజీవులకు అండగా జగనన్న ప్రభుత్వం

**ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతుల మీదుగా చర్మకారులకు గొడుగుల పంపిణీ**



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి : కష్ట జీవులకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో శనివారం చర్మకారులకు గొడుగుల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే చేతులమీదుగా జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన చర్మకారులకు స్వర్ణ యుగమని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. గత ప్రభుత్వంలో వీరి జీవనం దుర్భరంగా ఉండేదని గుర్తుచేశారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక చర్మకారులకు మెరుగైన జీవనోపాధి కలిపించే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డీబీటీ పథకాల ద్వారా 46.76 లక్షల మంది మాదిగ సోదరసోదరీమణులకు నేరుగా రూ. 16,650 కోట్ల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. ఇవిగాక నాన్ డీబీటీ పథకాల ద్వారా మరిన్ని ప్రయోజనాలు చేకూరుస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పేదల అభ్యున్నతికి విశేషంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ డైరక్టర్(దాత) ఎం.ఝాన్సీ రాణి, నాయకులు కంభగళ్ల రాజు, శాంతకుమారి, కిషోర్, ఆంబోజి శ్రీనివాస్, డి.కోటేశ్వరరావు, పురుషోత్తం, చర్మకారులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల పిల్లలు క్రమ శిక్షణ తో పాటు విద్యలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచటం సంతోషదాయకం: ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజపాలన 12:ఇంటర్ పరీక్షలలో మంచి మార్కులు పొందిన పిల్లలకు మాస్టర్ మైండ్స్, గుంటూరు వారి చే ఇవ్వ బడిన ప్రతిభా పురస్కారానికి ఎన్నుకోబడిన మాజీ సైనికులు హైదరపేట వాస్తవ్యులు స్వర్గీయ గోగుల నరేష్ బాబు గారి కుమారుడు జస్వంత్ ను అభినందించి సుభాకాంక్షలు తెలియ జేసిన బాపట్ల జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ క్రమ శిక్షణ కలిగిన మాజీ సైనికుని కుమారుడి గా జస్వంత్ మంచి మార్కులు పొందటమే కాకుండా ప్రతిభా పురస్కారానికి కూడా ఎంపిక కావటం సంతోష కరమని అంతేకాకుండా స్వర్గస్తులైన మా మాజీ సైనికుడు గోగుల నరేష్ బాబు గారి ఆత్మ కు కూడా శాంతి కలుగుతుంది అని తెలియ జేశారు. మాజీ సైనికుల పిల్లలు అందరికి గోగుల జస్వంత్ ఆదర్శంగా నిలుస్తాడు అని కొనియాడారు. ఈ లోకంలో లేనటువంటి మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు కూడా అన్ని విషయాలలో అది సంతోషమైనా లేక దుఖమైనా అండగా మేము ఉంటాము అని భరోసా ఇస్తున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు గారికి మరియు అసోసియేషన్ సభ్యులకు స్వర్గీయ గోగుల నరేష్ బాబు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియ జేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ హృదయ రాజు, సెక్రెటరీ తోట దుర్గా రావు, ముఖ్య సలహాదారులు అల్లావుద్దీన్, అసోసియేషన్ పెద్దలు సుంకర శేషగిరి రావు, జెట్టి జోసెఫ్, సయ్యద్ అఖిల్, భక్కా రామకృష్ణ రెడ్డి, రుక్మదరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లు తొలగించాలి - అర్హులకు ఓటు కల్పించాలి

**"మహా ధర్నాకు" తరలిరండి**

**టిడిపి పాకాల మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పిలుపు**




తిరుపతి జిల్లా, పాకాల మండలం, (ప్రజాపాలన న్యూస్): 14.08.23 వ తేదీ, సోమవారం 10.00 గంటలకు ఓటరు పరిశీలన సజావుగా జరగనందుకు నిరసనగా తిరుపతి ఆర్.డి.ఓ కార్యాలయం ఎదుట శ్రీమతి సుధా రెడ్డి గారి ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమం జరుగుతుందని చిత్తూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పులి వర్తి నాని గారు నిర్ణయించారు. కావున తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ , సెక్షన్ ఇంఛార్జి లతో పాల్గొని కార్యక్రమంను దిగ్విజయం చెయ్యాలని తెలుగుదేశం పార్టీ పాకాల మండల అధ్యక్షులు బోయపాటి నాగరాజు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఫాల్గుణ పిలుపునిచ్చారు.

# కొత్తకాయల తిప్పలో మహాశక్తి కార్యక్రమం



నరసాపురం, ఆగస్టు 12 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం కొత్తకాయల తిప్ప గ్రామంలో శనివారం మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలతో కలసి పాల్గొని గ్రామంలోని ఇంటింటికి తిరిగి తెదేపా అధినేత చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన మహాశక్తి పథకంలోని అంశాలను ప్రజలకు వివరించారు. దీపం పేరుతో ప్రతిఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం, ఆడబిడ్డ నిధి పేరుతో18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 15 వందల రూపాయలు అందజేయడం, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేల రూపాయలు చొప్పున అందజేయడం జరుగుతుందని వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, పార్టీ నాయకులు బస్వాని ఏడుకొండలు, కత్తిమండ ముత్యాలరావు, లక్కు పెద్దిరాజు, పాల దుర్గాభవాని, తిరుమాని శశిదేవి, చెల్లుబోయిన కనకదుర్గ, బస్వాని నాగమణి, షేక్ యూనిస్ బేగం, బర్రె రామలక్ష్మి, రూతమ్మ, తాయారు, నైమా భాను, గుడాల సునీత, కొల్లాటి బాలకృష్ణ, కొల్లాటి మూలస్వామి, కొల్లాటి భోగరాజు, వాటాల నరసింహస్వామి, వాటాల సుబ్బరాజు, పంపన భగవాన్, లక్కు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొండ్రు మోహనరావు



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఆగస్టు 12 (ప్రజాపాలన ప్రతినిధి.): నరసరావుపేట లో ఏపీ జి ఈ ఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించిన సందర్భంగా నరసరావుపేట ఎస్ఎస్ యన్ కళాశాలకు చెందిన ఆంగ్ల అధ్యాపకులు కొండ్రు మోహనరావు ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం గుంటూరు రెవెన్యూ కళ్యాణ మంటపం లో ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ నూతన కార్య వర్గ ఎన్నికలు జరిగాయి. APGEF నూతన కార్య వర్గ చైర్మన్ గా కాకర్ల వెంకటరామిరెడ్డి సెక్రెటరీ జనరల్ గా అరవపాల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొండ్రు మోహన రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 124 ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు షుమారు మూడు వేల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రస్తావించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పని చేస్తున్నదని తెలియ జేశారు. ఆక్టా ఏపీ ప్రెసిడెంట్ గా అనేక సమస్యలకు పరిష్కారం చూపిన కొండ్రు మోహన రావు ను APGEF రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నియమించడం పట్ల అక్టా ఆంధ్రప్రదేశ్ అడిషనల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ పి శ్రీనివాస సాయి మరియు ఆక్ట ఆంధ్రప్రదేశ్ ఆఫీస్ అండ్ పబ్లికేషన్ సెక్రటరీ డాక్టర్ ఐ సదాశివరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ కొండ్రు మోహన్ ను అభినందించారు.

## నైగర్ లో ఉన్న భారతీయులు త్వరితగతిన భారతదేశం వచ్చేయండి: కేంద్ర విదేశాంగ శాఖ

విజయవాడ స్పెషల్ కరస్పాండెంట్, ప్రజాపాలన : పశ్చిమ ఆఫ్రికాలోని నైగర్‌లో ఇటీవల సైన్యం ఆ దేశ అధ్యక్షుడిపై తిరుగుబాటు చేయడం విదితమే. ప్రస్తుతం విమాన రాకపోకలను ఆపేశారు. ఈ పరిణామాల మధ్య శాంతి భద్రతలపై ఆందోళన నెలకొంది. అక్కడి పరిస్థితులను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ భారతీయులకు ముఖ్య సూచనలు చేసింది.ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అక్కడ ఉండాల్సిన అవసరం లేని భారతీయులు త్వరగా దేశం వీడాలని సూచించింది. ప్రస్తుతం అక్కడి గగనతలాన్ని (ఎయిర్ స్పేస్) మూసివేసిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, భూ మార్గ సరిహద్దుల ద్వారా వచ్చేటప్పుడు భద్రత గురించి అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నైగర్‌కు వెళ్లాలని అనుకునే వారు కూడా అక్కడి పరిస్థితులు సాధారణ స్థాయికి వచ్చే వరకు తమ ప్రయాణ ప్రణాళికలను పునఃపరిశీలించుకోవాలని సూచించారు.నైగర్ లో ఉన్న భారయులందరూ నియామీలోని భారత రాయబార కార్యాలయంలో నమోదు చేసుకొని త్వరితగతిన భారతదేశం వచ్చేయాలని సూచించారు. భారతీయ పౌరులు సహాయం కోసం, నియామీ లో ఉన్న భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన నంబరు ౦227 9975 9975 ను అత్యవసరంగా సంప్రదించగలరు. లిఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగువారందరూ రా ష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన %ూాచీ=ూ% 24/7 హెల్ప్ లైన్ నంబర్లు ౦91 8500027678, 0863 2340678 ను సంప్రదించగలరు. అలాగే మీ కుటుంబసభ్యులు ఎవరైనా నైగర్ లో ఉంటే ఈ నంబర్లను సంప్రదించి వివరాలు తెలపగలరని కోరుతున్నాము.

## "బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న సోడిశెట్టి బాలాజీ రావు.. !



మచిలీపట్నం టౌన్: ఆగస్ట్ 11, ప్రజాపాలన బందరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ , కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ రావు శనివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పురందరేశ్వరి ప్రముఖ న్యాయవాది సోడిశెట్టి బాలాజీ రావు తో మాట్లాడుతూ బిజెపి పార్టీని నియోజకవర్గ స్థాయిలో, గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని అన్నారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు కృష్ణా జిల్లా శాఖ పక్షాన బందరు నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేస్తున్న నియోజకవర్గ కన్వీనర్ సోడిశెట్టి బాలాజీ రావు ని ఈ సందర్భంగా పురంధరేశ్వరి అభినందించారు. తాను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి బిజెపిని బలోపేతం చేస్తానని రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించడమే లక్ష్యంగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని అన్నారు. బాలాజీ రావు తో పాటు ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కన్వీనర్ బాల శ్రీరామచంద్రమూర్తి జిల్లా కోశాధికారి పాండురంగారావు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని దగ్గుబాటి పురందరేశ్వరిని అభినందించారు.

## బాలిక అత్యాచార ఘటనలో నిందితుడు అరెస్ట్



బాపట్ల జిల్లా ప్రజపాలన 12: ఛందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మైనర్ బాలిక అత్యాచార ఘటనలో నిందితుడు అరెస్ట్కేసు నమోదు చేసిన 24 గం.ల లోపు ముద్దాయిని అరెస్ట్ చేసిన బాపట్ల డిఎస్పీ.కేసు వివరాలను వెల్లడించిన బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు. బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం, భవనంవారిపాలెం పంచాయతి, కొత్తరెడ్డి పాలెం గ్రామమునకు చెందిన తుమాటి సురేష్ బాబు (వయస్సు 26 సం.లు) ఆగష్టు 11 శుక్రవారం మధ్యాహ్నం 3:30 గం.లకు ముద్దాయి ఇంటి వద్ద అరెస్ట్ చేసి శనివారం నాడు రిమాండ్ కు తరలించడం జరిగినది.

## బిఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎన్నికల అధికారులు



గుడివాడ : పట్టణ పరిధిలోని ఓట్లుకు సంబంధించి బూత్‌లెవల్ సిబ్బందితో ఎన్నికల అధికారులు పద్మావతి, మురళీకృష్ణ, గోపాలరావులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పలు చూచనలు చేశారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 72వ అసెంబ్లీ నియోజకవర్గంలోని 98 సెంటర్ల ఎన్నికల బూత్‌లెవల్ సిబందితో ఎన్నికల అధికారులు ఓట్లు వివారల పక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బూత్‌లెవల్ సిబ్బంది, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేడియంలో ఈ నెల 13న ఓపెన్ చెస్ పోటీలు

గుడివాడ : 11వ ఎన్‌టిఆర్ మెమోరియల్ అధ్వర్యంలో ఈ నెల 13న గుడివాడ స్కూల్స్ ఓపెన్ చెస్ పోటీలు నిర్వహిస్తునట్లు ఎన్‌టిఆర్ స్టేడియం కమిటి సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఆదివారం ఎన్‌టిఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగే ఈ పోటీలను 2టౌన్ సిఐ బి.తులసీధర్ ప్రారంభించడం జరుగుతుందన్నారు.

## జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించిన పోస్టల్‌శాఖ




గుడివాడ : స్థానిక హెడ్ పోస్టు అఫీస్ కార్యాలయం సిబ్బంది హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాతో శనివారం పోస్టల్‌శాఖ అధికారలతో కలిసి కళాశాలలో పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఆజాద్‌కి అమృత్ వేడుకలలో భాగంగా తమ సిబ్బంది స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నేడు భారతదేశ జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష



అనంతపురం, ప్రజా పాలన ప్రతినిధి :శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల స్టేషన్ పరిధిలో 2019 వ సంవత్సరంలో నమోదు అయినా పొక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ అనంతపురం పోక్సో కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి తుది తీర్పును శుక్రవారం వెలువరించారు.గోరంట్లలోని చౌడేశ్వరి కాలనీ కి చెందిన ఈశ్వరయ్య అనే వ్యక్తి అదే కాలనీలో నివాసం ఉంటున్న ఒక మైనర్ బాలిక(13) పై, బాలిక ఇంటిలో ఎవరు లేని సమయంలో లైంగిక దాడి చేసినాడని, సదురు బాలిక తల్లి ఫిర్యాదు మేరకు 2019 ఆగస్టు 8న గోరంట్ల పోలీస్ స్టేషన్ లో పొక్సో కేసు నమోదు చేశారు. అనంతరం అప్పటి ధర్మవరం డీఎస్పీ రమాకాంత్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగింది , అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. సాక్షులను విచారించిన అనంతరం అనంతపురం పొక్సో కోర్టు న్యాయమూర్తి ఈ కేసులో తుది తీర్పు వెలువరించింది. ముద్దాయికి శిక్ష పడేలా చేసిన డీఎస్పీ రమాకాంత్, ఏపీపీ విద్యావతి, కోర్టు కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్(1176), ప్రస్తుత గోరంట్ల సీఐ సుబ్బారాయుడును శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని ఎలాంటి కేసులలోనైన వీలైనంత త్వరగా విచారణ పూర్తి చేసి నిందితులకు చట్టం ద్వారా శిక్ష పడేలా చేస్తామని వెల్లడించారు.

## బైక్ ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం.. ముగ్గురు దుర్మరణం



రొద్దం ,ప్రజాపాలన ప్రతినిధి : ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ముగ్గురు యువకులు దుర్మరణం చెందిన విషాద ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలో చోటుచేసుకుంది.జిల్లాలోని రొద్దం మండలం చిన్నకోడిపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్రవాహనంపై పావగడకు వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా తిమ్మేనపేట క్రాస్ లో ఈ ప్రమాదం జరిగింది.గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి వెళ్లినట్లుగా స్థానికుల సమాచారం. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డిఎస్ఎఫ్



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి:ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్‌లి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది డిగ్రీలు పీజీలు ఇతర కోర్స్ లు కంప్లీట్ చేసి నిరుద్యోగులుగా రోడ్లపైన సర్టిఫికెట్లు పట్టుకొని తిరుగుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది కాబట్టి ఈ రాష్ట్రంలో నూతన జాబ్ క్యాలండర్ ను తక్షణమే విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా కోరుతున్నాము దాదాపుగా రాష్ట్రంలో రోజురోజుకు నిరుద్యోగులు సంఖ్య పెరుగుతున్నారు. కానీ ఈరోజు నిరుద్యోగులకు న్యాయం చేయకుండా నాలుగు సంవత్సరాలు అవుతున్న కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయకుండా కాలయాపన చేయడం దారుణం ఇప్పటికైనా జాబ్ నోటిఫికేషన్ విడుదల చేయాలి అనీ రాష్ట్ర ప్రభుత్వంను కోరుతున్నాము సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు అరుణ్ కుమార్ రెడ్డి కృష్ణ వీరభద్ర కేశవ సుకుమార్ తదితరులు పడడం జరిగింది.

## సమస్యల పరిష్కారానికే సమీక్ష: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



విజయవాడ ఆగస్టు 12 ప్రజా పాలన ప్రతినిధి నగరం లోని స్థానిక కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా ఇ న్చార్జి మంత్రివర్యులు శ్రీమతి తానేటి వనిత ,ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను ,ఎ న్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు జగ్గయ్యపేట నియోజ కవర్గ అభివృద్ధి,సంక్షేమంపై వివిధ శాఖల అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఉపాధి హామీ ప్రాధా న్యత భవనాలు,విద్య,హౌసింగ్, ఇళ్ల స్థలాలు,ఏపీ టిడ్కో,వ్యవసాయఅనుబంధరంగాలు,జలవనరులు,వైద్యం,ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు.గతంలో ఏ ప్రభు త్వాలు ఇలాంటి సమీక్ష సమావేశాలు నిర్వహించ లే దని నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమస్యల పరిష్కారానికై నియోజకవర్గ స్థాయిలో అధి కారులతో ఇలాంటి సమీక్ష సమావేశాలు ఏర్పాటు చే యడం జరుగుతుందనిఅన్నారు.నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను సంబంధిత అ ధికారులు త్వరితగతిన పరిష్కరించాలని సూచించా రు.

## షేక్ నజీరా కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మొండితో క జగన్ మోహన్ రావు పరామర్శ



నందిగామ ఆగస్టు 12 ప్రజా పాలన ప్రతినిధి మండ లంలోని పల్లగిరి గ్రామానికి చెందిన షేక్ నజీరా(35) శుక్రవారం విజయవాడ నగరంలోని ఓ ప్రైవేట్ హా స్పిటల్ లో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చి, ప్రసవం అనంతరం అనారోగ్యంతో ఆమె మృతి చెందినది శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శనివారం వారి నివాసానికి వెళ్లి, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సంద ర్భంగా ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా గారు మృతురాలు షేక్ నజీరా పిల్లల భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకొని రూ.50,000 /- ల ఆర్థి క సహాయాన్ని అందజేసినట్లు తెలిపారుఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మణిపూర్ లోజరిగిన హింసకు నిరసన ర్యాలీ

### ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాత య్య



జగ్గయ్యపేట ఆగస్టు 12 ప్రజాపాలన ప్రతినిధిమణి పూర్ హర్యానాలలో జరుగుతున్న దాడులకు నిరస నగా జగ్గయ్యపేట పట్టణంలో ఎస్ జి ఎస్ కాలేజీ వద్ద నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు జాయింట్ యాక్షన్ క మిటీవారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన ర్యాలీ లో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీ రాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని సంఘీభావం తె లిపారుఈ కార్యక్రమంలో షేక్ సత్తార్, షేక్ మదార్, షేక్ మాబ్ మియా, పాస్టర్ ప్రవీణ్ కుమార్, పాస్టర్ జో సఫ్ కిరణ్, పాస్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన 4,50,000 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) పంపిణీ చేసిన నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 12 ( ప్రజా పాలన ప్రతినిధి ): అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శనివారం పార్టీ కార్యాలయంలో రొంపిచర్ల మండలంలోని రామిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన కేతే సూర్య ఆదిత్య రెడ్డి ఇటీవల వెంకటాయపాలెం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో గౌరవ ముఖ్యమంత్రిని బాలుడి తండ్రి నాగేశ్వర రెడ్డి తన బాలుడితో కలిసి బ్లడ్ క్యాన్సర్ తో బాధ పడుతున్న కేతే సూర్య ఆదిత్య రెడ్డి కి వైద్య కోసం తక్షణం 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు చేయగా ఈ రోజు 2,50,000 లక్ష రూపాయలు, అదేవిధంగా రొంపిచర్ల గ్రామంలో అరవపల్లి ఉమామహేశ్వర రావు గారికి 2,00,000 లక్ష ఆర్థిక సహాయం. విరి ఇద్దరికీ 4,50,000 లక్షల రూపాయలు చెక్కును డా.గోపిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అందచేశారు. అనంతరం డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు తెలిపారు.

## ఇంటింటికీ ఓటరు సర్వేను వేగవంతం చేయాలని బిఎల్వోలను ఆదేశించిన నరసరావుపేట ఆర్డీవో యం.శేషిరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 12 (ప్రజాపాలన ప్రతినిధి.): ఇంటింటింకీ జరుగుతున్న ఓటరు సర్వే కార్యక్రమం వేగవంతం చేసి వీలైనంత త్వరగా ఆన్ లైన్ లో ఇంటింటికీ ఓటరు సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని నరసరావుపేట ఆర్డీవో యం.శేషిరెడ్డి బిల్వోలను ఆదేశించారు.ఈరోజు రొంపిచర్ల మండలంలోని వరగటిచర్ల,నల్లగార్లపాడు గ్రామాలలో జరుగుతున్న ఇంటింటికీ ఓటరు సర్వే కార్యక్రమాన్ని రొంపిచర్ల ఎమ్మార్వో అంకారావుతో కలసి ఆర్డీవో శేషిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.ఆయా గ్రామాలలోని ఓటర్ల సర్వే కార్యక్రమంలో కొత్తగా నమోదైన ఓట్ల వివరాలు,చనిపోయిన ఓటర్ల తొలగింపు వివరాలు,ఓటర్ల వివరాలలో మార్పులు,చేర్పులకు సంబంధించి ఇప్పటి వరకు అందిన ధరఖాస్తు వివరాలను బిల్వోల ద్వారా తెలుసుకున్నారు.ఇంటింటికీ ఓటర్ల సర్వే నమోదు వేగవంతం చేయాలని విధులపట్ల అలసత్వం వహిస్తే ఆయా బిల్వోలపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.రొంపిచర్ల మండలంలోని కొన్ని గ్రామాలలో ఒకే ఇంటి నెంబరు పై ఎక్కువ ఓట్లు నమోదయ్యాయని పీపుల్స్ రిపబ్లికన్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ గత బుధవారం పల్నాడు జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల నేతల సమావేశంలో పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు నరసరావుపేట ఆర్డీవో యం,శేషిరెడ్డి విచారణ చేపట్టారు.ఒకే ఇంటి నెంబరుపై ఎక్కువ ఓట్లు నమోదైతే పంచాయితీ అధికారులతో కలసి బిల్వోలు ఆయా ఇళ్ళకు వెళ్ళి విచారణ చేపట్టి ప్రత్యేక ఇంటి నెంబర్లను కేటాయించాలని తెలిపారు.ఇంటింటికీ చేపట్టిన ఓటర్ల సర్వేపై బిల్వోలకు ఓటర్లు సహకరించాలని కోరారు.అనంతరం రొంపిచర్ల ఎమ్మార్వో అంకారావు మాచవరం,విప్పర్ల,రెడ్డిపాలెం,సంతగుడిపాడు, రొంపిచర్ల,తుంగపాడు,అన్నవరం గ్రామాలలో ఇంటింటికీ ఓటర్ల సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించి బిల్వోలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్,ఆయా గ్రామాల విఆర్వోలు,వి ఆర్ ఏ లు,బిల్వోలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తీర్చేందుకే పోలీసు వ్యవస్థ: డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి



నరసాపురం, ఆగస్టు 12 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రజలకు తమ దైనందిన జీవితంలో ఏదైనా సమస్య ఎదురైతే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులేనని పోలీసు వ్యవస్థ ప్రజల సమస్యలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని19 వ వార్డులో రూ. కోటి రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన డిఎస్పీ కార్యాలయం, బంగ్లాలను శనివారం డిజిపి కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన స్థానిక డిఎస్పీ బంగ్లాను తొలగించి సుమారు కోటి రూపాయలతో 4, 500 చదరపు అడుగుల విస్తీర్ణంతో నూతన భవనాన్ని నిర్మించుకోవడం సంతోషకరమని భవన నిర్మాణానికి13 మంది దాతలు సహకరించడం అభినందనీయమని ఆయన అన్నారు. దీనిని బట్టి ప్రజలు, పోలీసుల మధ్య ఉన్న స్నేహపూరిత సత్సంబంధాలు అవగతం అవుతున్నాయని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను తీర్చేందుకు పోలీస్ వ్యవస్థ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం దిశా యాప్ ను ప్రవేశపెట్టిందని ఇప్పటివరకు1 కోటి 40 లక్షల మంది మహిళలు ఈ యాపులో రిజిస్టర్ చేసుకున్నారని 27 వేల మంది మహిళలు ఈ యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహకారాన్ని పొందారని డిజిపి తెలిపారు. ఇంతవరకు 2 వేల ఎఫ్ఐఆర్ లు రిజిస్టర్ చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల సంరక్షణే ధ్యేయంగా పోలీస్ వ్యవస్థ నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. డీఎస్పీ కార్యాలయం భవన నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పటిష్టం చేసిందని నిత్యం 24 గంటలపాటు విధి నిర్వహణలో నిమగ్నమై ఉంటూ పోలీసులు అందిస్తున్న సేవలు ఎంతో గొప్పవని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ యు రవి ప్రకాష్, అడిషనల్ ఎస్పీలు సుబ్బరాజు, రవి కుమార్, డీఎస్పీలు రవి మనోహరాచారి, వీరాంజనేయ రెడ్డి , శరత్ రాజ్ కుమార్, జిల్లాకు చెందిన పలువురు సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శభాష్ అనంత పోలీస్...



అనంతపురం, ప్రజా పాలన ప్రతినిధి: ప్రజాపాలన కానిస్టేబుల్ భాస్కర్ యాదవ్ మానవత్వంతో 50, వేలు ఆర్థిక సాయం అందజేశారు.అనంతపురంలోని నేషనల్ హైవేపై కానిస్టేబుల్ కిరణ్ మృతి చెందగా భార్య అనిత త్రీవ గాయాలతో చికిత్స పొందుతున్నారు. అనిత పరిస్థితి విషమంగా ఉండటంతో తాడిపత్రిలో డీఎస్పీ ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ భాస్కర్ , మృతి చెందిన కానిస్టేబుల్ కిరణ్ భార్య చికిత్స నిమిత్తం తన నెలసరి జీతం రూ.50 వేలును డీఎస్పీ గంగయ్య కు అందచేశారు.తాడిపత్రి డీఎస్పీ గంగయ్య మంచి మనసుతో ఆర్థిక సాయం చేసిన కానిస్టేబుల్ భాస్కర్ యాదవ్ ను అభినందించారు ..

## మహిళలు ఆర్థిక శక్తివంతులు అవడానికి ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి: పెంటి శ్రీనివాసరావు



జగ్గయ్యపేట ఆగస్టు 12 ప్రజా పాలన ప్రతినిధి: శుక్ర వారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఎన్జీవో ప్రతినిధిగా పెంటి శ్రీనివాసరావు పాల్గొని అవగాహన కల్పించారు.ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సూచన ల మేరకు, ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, వారి ద్వారా జగ్గయ్యపేటలో మహిళలకు, ఔత్సాహికులకు, వివిధ పథకాల మీద ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రో త్సాహాలను, మార్కెటింగ్, ఆర్థిక అంశాలు బ్యాంకు రుణాలను పొందే మార్గాలను వివరించారు.ము ఖ్యం గా మహిళలు వారి స్వశక్తిపై ఆధారపడే విధంగా పథ కాలను వివరించటం జరిగింది, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రా సెసింగ్ సొసైటీ, రాష్ట్ర నోడల్ ఏజెన్సీలతో సన్నిహిత సహకారంతో అమలు చేయబడుతుంది. పథకం వ్య క్తిగత సంస్థల కోసం క్రెడిట్-లింక్డ్ సబ్సిడీల కోసం దర ఖాస్తులు జిల్లా స్థాయిలో ఆమోదించబడతాయి, . ఫు డ్ ప్రాసెసింగ్ యూనిట్ల అప్-గ్రేడేషన్ కోసం క్రెడిట్ లిం క్డ్ సబ్సిడీ కోసం వ్యక్తిగత దరఖాస్తులను స్వీకరిస్తోం ది. స్కీమ్ క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ కింద35శాతం మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ స్థాపన లేదా ఏర్పాటు కో సం గరిష్టంగా రూ. 10 లక్షలు మరియు సాధారణ మౌలిక సదుపాయాల కోసం గరిష్ట సబ్సిడీతో రూ. 3 కోట్లు అందించబడుతుందని వివరించారుఈ కార్యక్ర మంలో జిల్లా రిసోర్స్ పర్సన్ ఉషారాణి, పట్టణ వైయ స్సార్ పార్టీ అధ్యక్షురాలు ముసలి రాజ్యలక్ష్మి. పద్మశా లి సంఘం అధ్యక్షులు చంద్రమౌళి, చార్టెడ్ అకౌంట్ కి రణ్, జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోలి రా మేశ్వరి, రాజ్యలక్ష్మి నాగమణి. తదితర మహిళలు పాల్గొన్నారు.

## వర్షం వస్తే... రోడ్డు మాయమైపోతుంది..

### ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి



కారంపూడి...అగస్ట్12..ప్రజాపాలన.. ప్రతినిధి :పట్టణంలోని ప్రజలకు ఆర్ అండ్ బి అధికారులు చేపల చెరువును మంజూరు చేసారు ఇప్పటికే దక్షిణ కాశీగా పిలవబడే నాగులేరు కారంపూడిలో ఉండగా స్థానిక బస్ స్టాండ్ సెంటర్ లోని పోలీస్ కాంప్లెక్స్ ఎదురు రోడ్డు చేపల చెరువును తలపిస్తుంది. ఇటీవల ఈ ప్రాంతంలో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మారమ్మత్తులు సక్రమంగా చేయకపోవడంతో రోడ్లు భవనాల శాఖ నిర్లక్ష్య వైఖరికి ఈ ప్రాంతంలో చేపల చెరువు మంజూరు అయిందని ప్రజలు చెప్పుకుంటున్నారు. అంతేకాకుండా ఇక్కడ డ్రైనేజీ సదుపాయం కూడా సక్రమంగా లేకపోవడంతో చినుకు పడితే చెరువును తలపిస్తుంది ఈ ప్రాంతం కారంపూడిలో చేపలను పెంచుకోవడానికి చెరువు లేకపోవడంతో ఈ ప్రాంతంలో చెరువు మంజూరు చేశారా అనే సందేహం ప్రజలలో నెలకొని ఉంది. అంతేకాకుండా కారంపూడిలోని అనేక ప్రాంతాలలో రోడ్లు కెఅస్తవ్యాస్తంగా ఉండి అద్వాన్నంగా మారాయి. ఒకపక్క ప్రభుత్వం నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినప్పటికి చిన్నచిన్న పనులు చేపట్టి అద్వాన్నంగా ఉన్న రోడ్లు బాగుచేయడంలో ఆర్ అండ్ బి శాఖ పూర్తిగా విఫలమయిందని ప్రజలు భావిస్తున్నారు. ఏదో గోతులు పడితే తుతూమంత్రంగా రెండు మూడు బొచ్చలు కంకరు వేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప పూర్తిస్థాయి పరిష్కారం చూపడం లేదని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నూతన రోడ్ల ఏర్పాటు చేయబోయేలోపు కనీస మరమ్మత్తులు చేసి వాహనదారులు ప్రజలను రక్షంచాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.


## నరసరావుపేట ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో 88వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట . ఆగస్టు 12 (ప్రజా పాలన ప్రతినిధి): ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నరసరావుపేట పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు రాంబాబు విచ్చేసి ఎఐఎస్ఎఫ్ పతాకావిష్కరణ చేశారు.. ఏఐఎస్ఎఫ్ పల్నాడు డివిజన్ ప్రెసిడెంట్ మీరాజ్ ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నరసరావుపేట ఏఐఎస్ఎఫ్ ప్రెసిడెంట్ మేరజోత్ వాగ్య నాయక్ పిడుగురాళ్ల ప్రెసిడెంట్ %ఒ% నాయకులు మధు, సాయి, ఉమర్ రాజా, తదితరులు పాల్గొన్నారు.



## తారక్ "దేవర" పై లేటెస్ట్ అప్డేట్.!





గ్లోబల్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మరి దర్శకుడు కొరటాల శివ తారక్ కోసం ఓ సెన్సేషనల్ సబ్జెక్టు ని రెడీ చేయగా ఇది హాలీవుడ్ లెవెల్ హంగులతో భారీ లెవెల్లో తెరకెక్కుతుంది. దీనితో క్రేజీ హైప్ ని నెలకొల్పుకున్నా ఈ చిత్రంపై లేటెస్ట్ గా అయితే మేకర్స్ ఇంట్రెస్టింగ్ అప్డేట్ అందించారు. ప్రస్తుతం అయితే మేకర్స్ సినిమా పాటలు వర్క్ లో బిజీగా ఉన్నట్టుగా తెలిపారు. ప్రముఖ సాహిత్య రచయిత రామజోగయ్య శాస్త్రి ఈ చిత్రానికి ఇప్పుడు సాంగ్ వర్క్ ని స్టార్ట్ చేసినట్టుగా తాను తెలుపగా మేకర్స్ కూడా దీనిని కన్ఫర్మ్ చేశారు. దీనితో దేవర నుంచి ఓ పవర్ ఫుల్ ఆల్బమ్ ని సంగీత దర్శకుడు అనిరుద్ నుంచి అయితే అంతా ఆశిస్తున్నారు. ఇక ఏఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించగా సైఫ్ అలీఖాన్ విలన్ గా నటిస్తున్నాడు. అలాగే ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్స్ వారు ఈ చిత్రాన్ని నిర్మాణం వహిస్తున్నారు.

## ఆ నిర్మాత ఓపెన్ గా అడగలేకపోతున్నారా?



ఇండస్ట్రీలో అతనో పేరున్న నిర్మాత. తమ నిర్మాణ సంస్థ ద్వారా ఎంతో మంది దర్శకుల్ని పరిచయం చేసారు. ఆ తర్వాత వాళ్లంతా అగ్ర దర్శకులుగానూ ఎదిగారు. ఇలా నటులు..సాంకేతిక నిపుణులు ఎంతో మందికి ఆ సంస్థ..నిర్మాత ఎదుగుదలలో దోహద పడ్డారు. మరి ఇలా ఎదిగిన వారంతా ఆ నిర్మాతకు అండగా ఉంటారా? అంటే అది అందరికీ సాధ్యమయ్యేది కాదు. కొందరు మాత్రమే అవకాశాలు ఇచ్చిన వారిని గుర్తు పెట్టుకుంటారు. ఈ విషయం ఓ సందర్భంలో స్వయంగా ఆ నిర్మాతే అన్నారు. అసలు వేటకు డేట్ ఫిక్స్ ఇలా ఇండస్ట్రీలో రకరకాల అనుభవాలు సంపాదించారు. ఇంత అనుభవం ఉన్న చిన్న కుమారుడి విషయంలో మాత్రం ఆ అనుభవం ఏమాత్రం పనిచేయడం లేదు. తనయుడిని పెద్ద స్టార్ చేయాలని చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నా ఇప్పటికీ ఫలించలేదు. ఇప్పటికే ఆ సంస్థలో కొన్ని సినిమాలు చేసాడు. ఆ సంస్థలో పనిచేసిన కొత్త దర్శకులంతా పాన్ ఇండియా దర్శకులు కూడా అయ్యారు. కానీ తనయుడు కెరీర్ మాత్రం ముందడుగు పడలేదు. ఆరంభంలో తండ్రి కాస్త ప్రయత్నాలు చేసినప్పటికీ ఇప్పుడా పరిస్థితి కనిపించలేదు. సినిమా చేయండని నోరు తెరిచి అడగాలంటే మోహమాటం అడ్డొస్తుంది. వాస్తవానికి ఆయన ఓపెన్ గా అడిగితే కాదనరు. కానీ వాళ్ల ఇబ్బందుల్ని కూడా గుర్తించి సదరు నిర్మాత కుమారుడితో సినిమా చేయండ ని అడగలేక పోతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే తనయుడు ఇతర భాషలపై కూడా ఫోకస్ చేస్తున్నట్లు తెలిసింది. ఖాళీగా ఉండటం కంటే ఏదో భాషలో సినిమా చేస్తే అదో రకమైన అనుభంగా భావించి ఇతర భాషలపైనా దృష్టి పెడుతున్నట్లు తెలిసింది. తండ్రి ఇబ్బందిని కూడా తనయుడు గుర్తించి ఇకపై ఒత్తిడి కూడా తీసుకురాకూడదని నిర్ణయిం చుకున్నాడుట. ఇప్పటివరకూ నాయన ఇచ్చి పేరు ప్రఖ్యాతలు చాలు. ఇంకా ఆయన్ని ఈ వయసులో ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని భావించి ఇకపై ఏ విషయం పప్పా వద్దకు తీసుకెళ్లకూడదని నిర్ణయిం చుకున్నాడుట. ఇది మంచి నిర్ణయమే. స్వతంత్రంగా పైకి ఎదగాలనుకోవడం గొప్ప విషయం. పరిశ్రమ కూడా అలాంటి వాళ్లనే గుర్తిస్తుంది. విమర్శలకు ఇలాంటి నిర్ణయాలు ఫుల్ స్టాప్ పెడుతుంటాయి.

## రవితేజ 'టైగర్'.. అసలు వేటకు డేట్ ఫిక్స్




మాస్ మహారాజ్ రవితేజ హీరోగా వంశీకృష్ణ ఆకెళ్ళ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా టైగర్ నాగేశ్వరరావు. స్టువర్టుపురం దొంగగా ప్రసిద్ధి చెందిన టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ లా ఈ చిత్రాన్ని సిల్వర్ స్క్రీన్ పై ఆవిష్క రించే ప్రయత్నం చేస్తున్నారు. దసరాకి ఈ మూవీ ప్రేక్షకుల ముందుకి రావడానికి సిద్ధమవుతోం ది. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ పై భారీబడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రియల్ లైఫ్ సంఘట నలకి సినిమాటిక్ టచ్ ఇస్తూ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో పీరియాడిక్ మూవీగా ఈ చిత్రాలన్నీ తెరకెక్కిస్తు న్నారు. షూటింగ్ కంప్లీట్ చేసుకొని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఇప్పటికే ఈ సినిమా ఫస్ట్ లుక్ ప్రేక్షకుల ముందుకి వచ్చింది. తాజాగా మరో ఇంటరెస్టింగ్ అప్డేట్ ని చిత్ర యూనిట్ ఎనౌన్స్ చేసింది. ఆగష్టు 17న టైగర్ నాగేశ్వరరావు టీజర్ ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంటరెస్టింగ్ పోస్టర్ తో టీజర్ డేట్ అనౌన్స్ చేశారు. టైగర్ నాగేశ్వర రావు గెటప్ లో రవితేజ లెదర్ బెల్టు చెప్పులు వేసుకొని ఉన్న ఈ స్టిల్ మాస్ రాజా అభిమానులని ఆకట్టుకుంటుంది. నుపుర్ సనన్ ఈ చిత్రంతో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. గాయత్రీ భరద్వాజ్ మరో హీరోయిన్ గా నటిస్తోంది. తమిళ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. రవితేజ కెరియర్ లో హైయెస్ట్ బడ్జెట్ మూవీగా పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. రావణాసుర ఫ్లాప్ తర్వాత రవితేజ నుంచి ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకి రాబోతున్న మూడో సినిమాగా టైగర్ నాగేశ్వరరావు నిలవనుంది. మరి ఈ మూవీ దసరా బరిలో ప్రేక్షకులని ఏ మేరకు అలరిస్తుందనేది చూడాలి. ఇక రవితేజ కూడా టైగర్ నాగేశ్వరరావు చిత్రంపై చాలా ఎక్స్ పెక్టేషన్స్ పెట్టుకున్నారు. ఆయన కెరియర్ లో కంప్లీట్ డిఫరెంట్ జోనర్ లో చేస్తోన్న బయోపిక్ మూవీ ఇదే కావడం విశేషం. ఈ మూవీ సూపర్ హిట్ అయితే మరిన్ని రియల్ లైఫ్ స్టోరీస్ ప్రేక్షకుల ముందుకి వచ్చే అవకాశం ఉంటుంది.

## "దేవర" విషయంలో అతడిపై భారీ హైప్.!



ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు భారీ హంగులతో తెరకెక్కిస్తుండగా ఈ చిత్రంలో హైప్ ఎక్కించే ఎన్నో క్రేజీ అంశాల్లో ఇప్పుడు అంతకంతకు ఎగ్జైట్ అవుతున్న మరో ఇంట్రెస్టింగ్ అంశం ఏదన్నా ఉంది అంటే అది ఈ సినిమా మ్యూజిక్ విషయంలో అని చెప్పాలి. ఈ చిత్రానికి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ సంగీతం అందిస్తుండగా తాను రీసెంట్ గా చేసిన "జైలర్" చూసిన తర్వాత తాను నెక్స్ట్ చేస్తున్న బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ "దేవర" పై అందరి కళ్ళు పడ్డాయి. అంతే కాకుండా ఇప్పటికే మోషన్ పోస్టర్ టీజర్ కి ఇచ్చిన మ్యూజిక్ పెద్ద హిట్ అయ్యింది. వీటితో ఫుల్ లెంగ్త్ సినిమాలో అనిరుద్ మ్యూజిక్ ఎన్టీఆర్ కి ఏ రేంజ్ లో ఇస్తాడో అనేది ఆసక్తిగా మారింది.

## అనుకున్నట్టే "గదర్ 2" కి భారీ ఓపెనింగ్స్.!




బాలీవుడ్ సినిమా దగ్గర లేటెస్ట్ గా వచ్చిన పలు మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో స్టార్ హీరో సన్నీ డియోల్ నటించిన సాలిడ్ ప్రాజెక్ట్ "గదర్ 2" కూడా ఒకటి. మరి రెండు దశాబ్దాల కితం వచ్చిన సెన్సేషనల్ హిట్ చిత్రం "గదర్" కి ఇది సీక్వెల్ గా వచ్చిన ఈ చిత్రం విషయంలో ట్రేడ్ విశ్లేషకులు ఓన్లీ హిందీ బెల్ట్ నుంచే రికార్డు ఓపెనింగ్స్ డెఫినెట్ గా వస్తాయని భావించారు. మరి ఈ ఏడాదికి పెద్ద హిట్ అయినటువంటి "పఠాన్" తర్వాత ఈ చిత్రం అనుకున్నట్టుగానే రికార్డు ఓపెనింగ్స్ నమోదు చేసింది. మరి నార్త్ లో ఈ చిత్రం డే 1 కి ఏకంగా 40.10 కోట్ల గ్రాస్ ని అందుకున్నట్టుగా తెలిపారు. దీనితో "గదర్" తో మళ్ళీ మేకర్స్ హిస్టరీ క్రియేట్ చేయనున్నారు అని చెప్పాలి. ఇక ఈ వీకెండ్ సహా నెక్స్ట్ వీక్ లో ఆగస్ట్ 15 హాలిడేకి మరింత స్థాయిలో వసూళ్ళని ఈ చిత్రం భారీ మార్జిన్ తో సెట్ చేస్తుంది అని బాలీవుడ్ ట్రేడ్ వర్గాలు చెప్తున్నాయి. దీనితో అయితే మళ్ళీ చాలా కాలం తర్వాత బాలీవుడ్ లో బిగ్గెస్ట్ హిట్ వచ్చింది అని చెప్పాలి.

## 'భోళాశంకర్'.. 20 ఏళ్ల కింద రావాల్సిందేమో



దశాబ్దాల పాటు నుంచి టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో అగ్రహీరోగా రాణిస్తున్నారు మెగాస్టార్ చిరంజీవి. అయితే సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆయన అందుకున్న అతిపెద్ద బిగ్గెస్ట్ డిజాస్టర్ మూవీ 'ఆచార్య'. దీని తర్వాత మళ్లీ ఆ రేంజ్‌లో తాజాగా విడుదలైన 'భోళా శంకర్' అందుకుంది. ఇప్పుడు ఎక్కడ చూసిన ఈ సినిమాపైనే ట్రోల్స్ కనపడుతున్నాయి. నెటిజన్లు, సినీ ప్రియులు ఓ రేంజ్‌లో ఆటాడేసుకుంటున్నారు. అసలు సినిమాలోని సీన్స్ మెగాస్టార్ రేంజ్‌కు తగ్గట్టు లేవని.. అంత క్రింజీగా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. జబర్దస్త్ బ్యాచ్ కామెండీ, యాంకర్ శ్రీముఖి నడుము సీన్ అంతా బోల్తా కొట్టాయని ఏవీ సెట్ కాలేదని కామెంట్స్ చేస్తున్నారు. మీమర్స్ అయితే సినిమాలను సన్నివేశాలను రకరకాలుగా మీమ్స్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో ఫుల్ ట్రోల్ చేస్తున్నారు. కొంతమంది మాత్రం సినిమా అవుట్ డేటెడ్‌గా ఉందని అంటుంటే.. భారీ సంఖ్యలో అభిమానులు, సినీ ప్రియులు మాత్రం ఈ చిత్రం ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం రావాల్సిన సినిమా అని అభిప్రాయపడు తున్నారు. ఈ సినిమాకు మణిశర్మ అందించిన మ్యూజిక్, చిరు వేసిన డ్యాన్స్ స్టెప్పులు చూస్తుంటే.. 1990ల కాలంలో ఈ చిత్రం వచ్చి ఉంటే ఈ సినిమా హిట్ అయ్యేదని చెబుతున్నారు. చిరు స్థాయిలో క్రేజ్ ఉన్న సూపర్ స్టార్ రజనీకాంత్, యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్ తమ వయసుకు తగ్గట్టు పాత్రలు, కథలు చేస్తుంటే.. మెగాస్టార్ మాత్రం ఇంకా రొటీన్ కథలు, అదే పాత్ర డ్యాన్స్ స్టైల్, హీరోయిన్లతో రొమాన్స్ చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా చిరు డ్యాన్స్, రొమాన్స్ చేయడం ఆపేయాలని సూచిస్తున్నారు. ఒకవేళ రాబోయే సినిమాల్లో చిరు డ్యాన్స్ వేయాలనుకుంటే సొంతంగా లేదా శేఖర్ మాస్టర్‌ను కాకుండా ఇతర కొత్త డ్యాన్స్ కొరియోగ్రాఫర్ల ను నియమించుకుని స్టెప్పువేయాల ని అంటున్నారు. అలానే ఈ చిత్రాన్ని ఒరిజనల్ వెర్షన్ వేదాళం సినిమాతోనూ పోలుస్తున్నారు. ఈ మాతృక చిత్రంలో కూడా ఆశించదగ్గ ఎలిమెంట్స్ ఏమీ లేనప్పటికీ.. అనిరూధ్ మ్యూజిక్- అజిత్ నటనతో సినిమా బాగా ఆడిందని చెబుతున్నారు. కానీ భోళాశంకర్ విషయానికొస్తే.. కనీసం చిరు యాక్టింగ్, మ్యూజిక్ కూడా ఏమీ కనపడలేదని ట్రోల్ చేస్తున్నారు. ఫైనల్‌గా ఏ సినీ అభిమాని, మెగా ఫ్యాన్ అడగకుండానే.. వేదాళం సినిమాను రీమేక్ చేయాల్సిన అంత అవసరం ఏం వచ్చిందని అడుగుతున్నారు.

మాస్టర్ కీ టీవీ ఛానల్
మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం
మీ వార్తకు మీరే యజమాని..!
ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.
ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.
ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.
ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.
మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.
మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.
ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.
పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం.
రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.
రండి..! కదలి రండి..!
వివరాలకై సంప్రదించండి...
91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.